వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 13, డిసెంబర్ 2025 16 పేజీలు



# 14, 17న జరిగే ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
మొదటి విడత ఎన్నికలు వివిధ శాఖల అధికారుల టీమ్ వర్క్‌తో సజావుగా ముగిసిందని, అదేవిధంగా

2లో..

# వరంగల్ తూర్పులో.. కొండెక్కిన రాజకీయం

**వరంగల్ సిటి డిసెంబర్12 ప్రభాతవార్త :** వరంగల్ తూర్పు కాంగ్రెస్ లో నిప్పు లేకుండానే రాజుకుంటున్న తూర్పు రాజకీయాలు మరో మారు చర్చనీయాంశంగా మారాయి. కయ్యానికి కాలు దువ్వే విధంగా వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ గ్రూప్ రాజకీయాలు మెల్ల మెల్లగా బట్టబయలు అవుతున్నాయి. శాసనసభ ఎన్నికల నుండి నేటి వరకు రగులుతున్న ఆంతరంగిక రాజకీయ పోరు నడుస్తునే ఉంది. వరంగల్ జిల్లా అధ్యక్షుడు మార్పు తో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా గ్రూప్ రాజకీయాలు మళ్లీ తెరపైకి వచ్చాయి. తమ బలాబలాలు నిరుపించుకోవడానికి హేమాహేమీలు ఏకమై కొండా దంపతులను దూరం పెట్టే సాహసం చేస్తున్నారనే చర్చలు జరుగుతున్నాయి.



**జిల్లా అధ్యక్షుని మార్పుతో మారుతున్న రాజకీయ సమీకరణలు**

- కొండా కపుల్స్ ఒకవైపు తూర్పు ముఖ్య నేతలు మరోవైపు
- సోనియాగాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పడిన ఐకమత్యం
- కొండా ముఖ్య అనుచరుడు ఇంట్లో నేతల మంతనాలు
- జిల్లా పార్టీ అధికార పదవులపై చర్చిస్తున్నట్లు సమాచారం
- రసవత్తరంగా మారనున్న వరంగల్ తూర్పు కాంగ్రెస్ రాజకీయం

**రగులుతున్న తూర్పు కాంగ్రెస్**

రాజుకుంటున్న రావణ కాష్టంలా తూర్పు కాంగ్రెస్ రాజకీయాలు రగులుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు, వేడుకలు ఎవరికి వారే యమునా తీరే అనే చందంగా తమ తమ అనుచరులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అధిష్టానం ఆంక్షాలను పెడ చెవిన పెట్టి అంతరంగిక రాజకీయాలకు మొదటి నుండి తూర్పు కాంగ్రెస్ లో ఆజ్యం పోసుకుంటున్నాయి. కొఃడా దంపతుల గెలుపు కోసం కష్ట పడ్డ వారిని కాదని కొందరికి పెత్తనం అప్పజెప్పి మమ్మల్ని దూరం పెట్టడం సరైంది కాదనే విషయం సోషల్ మీడియా వేదికగా దుమారం లేపుతున్నాయి.

2 లో..



# ఈ సారైనా ప్రోత్సాహం అందేనా..?

- ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు ప్రోత్సహకం కరువు
- 2019 సంవత్సరం స్థానిక సంస్థల్లో ఏకగ్రీవం అయిన గ్రామాలకు అందని ప్రోత్సహకం
- గతంలో 27 సర్పంచులు ఏకగ్రీవం అయితే, ఇప్పుడు 18 గ్రామాలు స్థానాలు ఏకగ్రీవం
- రూ.10లక్షల ప్రోత్సహకం కోసం ఎదురు చూస్తున్న పల్లెలు
- కాంగ్రెస్ ప్రభుత్వంపైనే ఆశలు పెట్టుకున్న ఏకగ్రీవ గ్రామాలు

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త :**
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి అభివృద్దే ప్రధానం అనే ప్రేరణ కోసం రూపొందించిన ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు అందించే ప్రోత్సహాకం క్రమంగా కనుమరుగు అవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవం అయిన గ్రామపంచాయతీలకు అందించే రూ.10లక్షల ప్రోత్సహాకం అనే పథకంను గత ప్రభుత్వం అటకెక్కించింది. 2019 సంవత్సరంలో జిల్లాలో నిర్వహించిన స్థానికసంస్థల ఎన్నికల్లో 27 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయితే ఇప్పటివరకు ఆయా గ్రామాలకు ప్రోత్సహాకం కింద రూపాయి కుడా అందలేదు.... అంటే పరిస్థితి అర్ధం చేసుకోవచ్చు. ఇప్పుడు మళ్లీ జిల్లాలో 18 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వం అందించే

2 లో..



2వ పేజీలో...

# ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**ఎన్నికల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పూర్తి**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త**
గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రెండవ విడతలో ఎన్నికలు జరుగనున్న ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి. ఎస్., జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో నిర్వహించారు.ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా

# ఎన్నికల విధులకు గైర్హాజరైన 71 మంది అధికారులకు షోకాజ్

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

2వ పేజీలో...

## వరంగల్ తూర్పులో కొండెక్కిన రాజకీయం

(మొదటి పేజీ తరువాయి..)

కొంత మంది నాయకుల యొక్క బహిరంగ గంగా వాదనలు తూర్పు కాంగ్రెస్ లో వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, గత జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తమదైన శైలిలో అనుచర వర్గాన్ని కూడగట్టి గ్రూపు రాజకీయాలు చేశారనే వాదన కూడా లేకపోలేదు. వరంగల్ తూర్పు గ్రూపు రాజకీయ విషయాలపై అధిష్ఠానం మొట్టికాయలు వేసిన సందర్భాలు కూడా ఉన్నాయని కాంగ్రెస్ శ్రేణులు వెల్లడించారు. గ్రూపు రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని అధిష్ఠానం కొత్త అధ్యక్షుని నియమించడంతో సద్దుమనుగుతాయి అనుకున్న రాజకీయాలు మళ్ళీ సోనియా గాంధీ జన్మదిన వేడుకలతో జీవం పోసుకున్నాయి. రచ్చకెక్కిన తూర్పు కాంగ్రెస్ రాజకీయాలు పంతాలతో రాజుకుంటున్నాయి.

**వద్దన్నారా...కలువమన్నారా..**

వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీలో కొండ దంపతులు వర్సెస్ ఎర్రబెల్లి స్వర్ణ బసవరాజు సారయ్య గ్రూపు రాజకీయాలు జరుగుతూనే ఉన్నాయి. మాజీ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య ను, కొండ దంపతులు వద్దన్నారా లేక వీరే కొండా దంపతులతో కలువమన్నారా అనే విషయంపై రాజకీయ అనుమానపు చర్చ మొదటి నుండి జరుగుతూనే ఉంది. తాజాగా కొత్త అధ్యక్షుడు నియామకంతో రాజకీయ సమీకరణాలు తూర్పులో మారుతాయి అనుకున్నారు. కొండా దంపతుల అనుచర వర్గం, అభిమానులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సాక్షిగా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అయూబ్ పోటో లేకుండా వేడుకలు నిర్వహించారు. దీనితో రగిలిన రాజకీయం ఏకంగా కొండా అనుచరుడిగా పేరున్న నల్లొండ రమేష్ ఇంట్లో మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాజనాల శ్రీహరి, కార్పొరేటర్లు మాజీ కార్పోరేటర్లు, సీనియర్ నాయకులు హేమా హేమీలు అందరూ పాత, కొత్త అధ్యక్షుల దృష్ట్యా ఏకమై కొండా దంపతులను, అనుచర గనాన్ని దూరం పెట్టి అధిష్ఠానాన్ని కలువడానికి సిద్ధమైనట్లు చర్చ సాగుతుంది. పార్టీ కోసం కష్టపడ్డా తమ అనుచరులకు పదవులు ఇప్పించే పనిలో వద్ద విషయాన్ని వారు వెల్లడించినట్లు పార్టీ శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా కొండెక్కిన తూర్పు కాంగ్రెస్ రాజకీయాలు ఏ దారికి మల్లుతాయో ఎదురు చూడాల్సిందేనని పలువురు చెబుతున్న మాటలు.

## ఈసారైనా ప్రోత్సాహం అందేనా....

(మొదటి పేజీ తరువాయి..)

రూ.10లక్షల ప్రోత్సహకంపై ఆశలు పెట్టుకున్నారు. మరి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే నిధులు విడుదల చేయకుండా ఉంటుందో లేక ప్రోత్సహకం అందిస్తుందో చూడాలి.

**గ్రామ అభివృద్ధికి అదనంగా రూ.10లక్షలు..**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవం అయిన గ్రామానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10లక్షలను ప్రోత్సహకం కింద అందిస్తుంది. గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు వివిధ పథకాల పేరుతో అభివృద్ధి పనులను చేపడుతున్నాయి. వీటితో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు కూడా తమ వంతు సాయంగా పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాయి. వీటితో పాటు ఎన్నికల్లో ఏకగ్రీవం అయిన గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సహకంతో పల్లెల్లో మరిన్ని మౌళికవసతులు కల్పించే అవకాశం ఉంటుంది. చాలా వరకు గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్న దాఖలాలు ఉన్నాయి. అటువంటి గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవం అయితే...ఆ ఏకగ్రీవ గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.10లక్షల ప్రత్యేక నిధులతో పల్లెల్లో అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంది. ప్రధానంగా ప్రోత్సహక నిధులతో గతంలో ఏకగ్రీవం అయిన గ్రామాలకు వచ్చిన నిధులతో పంచాయతీ భవనాలు, ట్యాంకులు, గ్రంథాలయాలు, సిసిరోడ్లు నిర్మించుకున్న సందర్భాలున్నాయి.

**గత టర్మ్‌లో 27 ఏకగ్రీవ సర్పంచులు..**

2019 సంవత్సరంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో 27 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిలో అత్యధికం అప్పటి అధికార పార్టీ టిఆర్ఎస్(బిఆర్ఎస్) బలపర్చిన అభ్యర్థులు గెలుచుకున్నావే. అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ హామీతో జిల్లాలో ఏకగ్రీవం అయిన గ్రామాలకు ఇప్పటి వరకు ప్రోత్సహకం కింద రూపాయి అందింది లేదు. మిగిలిన గ్రామాలకు వచ్చిన నిధులే వచ్చాయి తప్ప అదనంగా ఒక్క రూపాయి అందలేదు.

**జిల్లాలో 18 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం..**

జిల్లాలో నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటి వరకు 18 గ్రామపంచాయతీలు పూర్తిగా ఏకగ్రీవం కావడంతో పాటు 4 చోట్ల సర్పంచి స్థానాలు మాత్రమే ఏకగ్రీవం అయ్యాయి. భూపాలపల్లి మండలంలో భావుసింగ్‌పల్లి,శ్యాంనగర్, చిట్యాల మండలంలో భావుసింగ్‌పల్లి,చైన్‌పాక,ముచినిపర్తి,పాశిగడ్డతండ ,ఏలేటి రామయ్యపల్లి, పలిమెల మండలం కేంద్రం, టేకుమట్ల మండలంలోని పెగడపల్లి,వెలిశాల, రేగొండ మండలంలోని చెంచుపల్లి, గోరికొత్తపల్లి మండలంలోని విజ్జయ్యపల్లి, గణపురం మండలంలోని బుద్దారం, మొగుళ్లపల్లి మండలంలోని బద్దంపల్లి,రేగొండ మండలంలోని రేపాక, మల్హార్‌రావు మండలంలోని చిన్నతూండ్ల,దుబ్బపేట, మహాముత్తారం మండలంలోని స్తంభంపల్లి గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి.

**ఇప్పుడైనా ప్రోత్సహాకం అందేనా....**

గత ప్రభుత్వం మరిచిన ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు ప్రోత్సహాకం కింద అందించే రూ.10లక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పల్లెలను పట్టుకొమ్మలుగా తీర్చిదిద్దుతాం అని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి గ్రామాలకు అందించే నిధులతో పాటు ప్రోత్సహకం నిధులను కూడా అందించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఏకగ్రీవం అయిన గ్రామాలకు రూ.10లక్షలను అదనంగా అందిస్తే మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందనే వాదనాలున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు ప్రోత్సహకం అందిస్తుందో లేదో చూడాలి

**తప్పకుండా అందిస్తాం : గండ్ర సత్యనారాయణరావు, భూపాలపల్లి ఎమ్మెల్యే**



ఏకగ్రీవం అయిన గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.10లక్షల ప్రోత్సహకం తప్పకుండా అందిస్తాం. ఏకగ్రీవం అయిన గ్రామాలు ప్రోత్సహక నిధులతో మరింత అభివృద్ధి చెందుతాయి.

# ముక్కోటికి అన్ని ఏర్పాట్లు చేయాలి

**తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంకు విచ్చేయనున్న భక్తులు...**

**వసతి, ఏర్పాట్లపై ఈనెల 15న సమీక్ష గోడ పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్**

కొత్తగూడెం, డిసెంబర్ 12 ప్రభాతవార్త: ఈనెల 29, 30 వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు తెలిసే విధంగా దానికి సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో ఈనెలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం,



ఉత్తర ద్వార దర్శనంకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా పూర్తి సమాచారం తెలియడానికి గోడపత్రికలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతటా అంటించడం జరుగుతుందని అన్నారు. అలాగే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి, ఏర్పాట్లపై సోమవారం నాడు15 తేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజనల్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత డివిజన్ అధికారులు పూర్తిస్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుండి మినహాయింపు కల్పించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. రెండవ విడతలో 462పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికలు జరుగనుండగా, 20 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 14, 17న జరిగే ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి..)



ఈనెల 14, 17న జరిగే రెండు, మూడవ విడత ఎన్నికలను కూడా అదేరీతిలో జరిగేలా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. రెండవ, మూడవ విడత ఎన్నికల నిర్వహణ మీద అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, ఇతర పోలింగ్ అధికారులతో కలెక్టర్ శుక్రవారం గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ, మూడవ విడతపోలింగ్ ముందురోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లను సరిగ్గా నిర్వహించాలని, చెక్‌లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణీ జరగాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని, ఓటింగ్‌కి సంబంధించి ఇచ్చే నివేదికలన్ని పూర్తి సమాచారంతో ఉండాలన్నారు. వార్డ్, సర్పంచ్ ఎన్నికకు సంబంధించిన బ్యాలట్ పేపర్ రెండిటిని ఓటర్లు బ్యాలట్ బాక్స్‌లో వేయాలని, అలాగే రెండింటి మీద స్వస్తిక్ గుర్తును ఇంక్‌తో పూర్తిగా అంటించి ఓటర్లు పెట్టాలన్నారు. ఈ అంశం మీద అక్కడ ఉండే పోలింగ్ అధికారులు ఓటర్లకు తెలియజేయాలన్నారు. పోలింగ్ అయిపోగానే రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్తగా జరగాలని, వేగవంతంగా జరిగేందుకు అవసరమగు సిబ్బందిని నియమించుకోవాలన్నారు. ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే అయిపోవాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, మండలస్పెషల్ అధికారులు సమన్వయంగా పనిచేసి పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేయాలన్నారు.

## ఎన్నికల విధులకు గైర్హాజరైన 71మంది అధికారులకు షోకాజ్

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మొదటి విడత గురువారం నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల విధులకు గైర్హాజరైన 71మంది అంగన్వాడీ, ఎస్‌జీటీ, ఇతర ఉపాధ్యాయులు, అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శుక్రవారం నోటీసులు జారీ చేసినట్లు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత ఎన్నికల విధులకు 71మంది అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం అందించకుండా గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల విధులు చాలా కీలకమని, వీటికి హాజరు కాని 71మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, వీరిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవద్దో వెంటనే సమాధానం ఇస్తూ రెండవ విడత ఎన్నికల విధులను కేటాయించిన సంబంధిత ఎంపీడీఓ దగ్గరికి రేపు వెళ్లి రిపోర్ట్ చేయడంతో పాటు సంజాయిషీ రిపోర్ట్‌ని ఎంపీడీఓ ద్వారా తమకి పంపించాలని ఆదేశించినట్లు ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు ప్లాగ్‌మార్చ్

**- సీఐ సత్యనారాయణరెడ్డి**

*జనగామ టౌన్, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :*
ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, భద్రతతో సాగేందుకు ప్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు. జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరిచేతన్ నితిన్ ఆదేశాల మేరకు సీఐ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఐలు





భరత్, చెన్నకేశవులు తోపాటు ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలోని వడ్లకొండ, గానుగుపహాడ్, ఎర్రగొల్లపహాడ్ గ్రామాలలో ప్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా సీఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, భద్రతతో సాగేందుకు ఈ ప్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు, మార్చ్ సమయంలో గ్రామస్తులకు మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి అవగాహన కల్పించి ఎన్నికల కాలంలో శాంతిభద్రతలను కాపాడుకునే అవసరాన్ని వివరించామన్నారు. అలాగే కోడ్ ఉల్లంఘనలు, అక్రమ కార్యకలాపాలు, ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే చర్యలపై చట్టపరమైన పరిణామాల గురించి కూడా తెలియచేశామన్నారు. అధికారులు గ్రామాల్లోని సున్నిత ప్రాంతాలను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడి ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమం గ్రామస్తుల్లో నమ్మకాన్నిపెంచి రాబోయే ఎన్నికలకు సంబంధించి భద్రత ఏర్పాట్లు బలంగా ఉన్నాయని వారికి ధైర్యం కల్పించామని తెలిపారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

*నర్మెట, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :*
కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్నిరంగాలలో ముందుకు తీసుకెళుతున్నారని డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. నర్మెట మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీధర్ గౌడ్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, మండలశాఖ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, శివరాత్రి మహేష్, పోగుల బుచ్చిరెడ్డి, కళ్యాణ మురళి తదితరులు పాల్గొన్నారు.



# హామీలతో మోసం చేసిన కాంగ్రెస్

**- ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*నర్మెట, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :*
అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



అన్నారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం బొమ్మకూరు హనుమంతపురం మల్కాపేట వెల్దండలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న ఆయన బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. వందలహామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్కటి సరిగా అమలు చేయలేదని ప్రజలు గమనించాలని కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగారావు, ఇమ్మడి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ జెడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత ఎన్నికల దృష్ట్యా మద్యంషాపుల మూసివేత

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
జిల్లా పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మద్యం దుకాణాలపై తాత్కాలికంగా మూసివేత ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్, టీఎస్ ఎక్సైజ్ చట్టం-1968 నిబంధనల ప్రకారం ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సమయాలలో గ్రామ పంచాయతీల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా జిల్లా వ్యాప్తంగా సంబంధిత



మండలాల్లోని ఎ4, 2బి బార్లు, రెస్టారెంట్లు, కల్లు షాపులను మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. రెండవ విడతలో భాగంగా జిల్లాలోని జనగామ, నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాల్లో శుక్రవారం సాయంత్రం 5గంటల నుంచి పోలింగ్, కౌంటింగ్ ముగిసే వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని తెలిపారు. ప్రజాశాంతి భద్రత కోసం ప్రతీ ఒక్కరు ఈ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసులు, ఎక్సైజ్‌శాఖలు కఠినంగా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు. చట్ట ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# యువకుడి మిస్సింగ్

*చిల్పూర్, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :*
చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామానికిచెందిన జంగిడి వినయ్ (22) ఈనెల 11న సాయంత్రం నుంచి కనిపించడం లేదని యువకుడి తండ్రి ప్రభాకర్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జంగిడి వినయ్ కనిపించకపోవడంతో బంధువులు, చుట్టుపక్కల గ్రామాల్లో వెతికామని, ఫోన్ స్విచ్ ఆఫ్‌గా వస్తుందని, కాగా, గ్రామానికి చెందిన ఓ అమ్మాయితో ప్రేమ



వ్యవహారం ఉన్నట్లు అనుమానంగా ఉందని, తనకొడుకు ఇంటినుంచి వెళ్లినప్పుడు సిమెంట్ రంగుచొక్క, నలుపురంగు పాయింటు ధరించి ఉన్నాడని, తనకుమారుడి ఆచూకి తెలుసుకుని తమకు అప్పగించాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈమేరకు స్థానిక ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# కొడుకు చేతిలో తండ్రి హతం

*గూడూరు, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)*
రోకలి బండతో కొడుకు దాడి చేయగా తండ్రి మృతి చెందిన సంఘటన మండలంలోని దామరవంచ శివారు హట్యా తండాలో జరిగింది. గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హట్యా



తండా కు చెందిన దారావత్ నందిరాం (45) కుటుంబం ఉపాధి నిమిత్తం హైదరాబాదులో ఉంటున్నారు. ఈనెల 11న పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా తండాకు చేరుకున్నారు. కాగా అదే రోజు రాత్రి మద్యం మత్తులో ఉన్న నందిరాం అతని భార్య, కుమారుడితో గొడవపడ్డాడు. వారిపై రోకలిబండతో దాడికి ఉపక్రమించగా అడ్డుకున్న కొడుకు కృష్ణ అదే రోకలిబండతో తండ్రిపై దాడి చేశాడని ఎస్ఐ తెలిపారు. ఈ దాడితో స్పృహ కోల్పోయిన నందిరాంను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి సోమ్లి ఫిర్యాదు మేరకు కొడుకు కృష్ణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు.

# నల్ల బెల్లం,పట్టిక పట్టివేత :

**చిర్ర రమేష్ బాబు రమేష్ బాబు**

*నెల్లికుదురు, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)*
పోలీసు వాహన తనిఖీల్లో వ్యక్తుల నుండి సారాయి తయారు చేయడానికి ఉపయోగించే 10 క్వింటాళ్ల బెల్లం, 50 కిలోల పిల్లల పటికను పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై సీతా రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా



విలేకరులతో మాట్లాడుతూ.....బుధవారం సాయంత్రం అందాజా 6 గంటల సమయంలో ఒక నమ్మదగిన సమాచారం మేరకు బీదర్ నుండి మహబూబాబాద్ నకు బొలెరో పికప్ వాహనంలో నల్లబెల్లము పట్టిక మరియు నాటు సారా వస్తున్నది అని ఒక నమ్మదగిన సమాచారం మేరకు అట్టి వాహనమును పట్టుకొని చెక్ చేయగా అందులో 20 బస్తాల నల్ల బెల్లం ( 10 క్వింటాల నల్ల బెల్లం) ఒక బస్తా పట్టిక(50 పట్టిక ),10 లీటర్ల నాటు సారా కలదు బొలెరో పికప్ వాహనం డ్రైవర్ను పట్టుకొని వివరాలు తెలుసుకోనగా ఎట్టబోయిన మహేష్ తండ్రి ఇస్తారి వయసు 25 సంవత్సరాలు ముదిరాజ్ వెలువర్తి గ్రామము యాదాద్రి భువనగిరి డిస్టిక్ అని టిక్యా తండా తొర్రూర్ నకు చెందిన 2.జాటోత్ నవీన్, 3.సురేష్ లు తీసుకొని రమ్మనగా నల్లబెల్లము పట్టిక సారా తీసుకొని వస్తుండగా నెల్లికుదురు పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసినారు

# మంత్రి అనుచరుడిపై కేసు నమోదు

*వరంగల్ క్రైం డిసెంబర్12 (ప్రభాతవార్త)*
కొండా దంపతుల ప్రధానఅనుచరుడు నవీన్ రాజ్ అతని అనుచరులపై ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. గత నాలుగు రోజుల క్రితం 25వ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాజిద్ పై దాడి చేసిన ఘటన పై బాధితుడు సాజిద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన ఇంతేజ్ గంజ్ పోలీసులు. నవీన్ రాజ్ తీరుపై వాట్సాప్ గ్రూపుల్లో ఆడియోలు పెట్టినందుకు తనను కత్తితో బెదిరించి దాడి చేశారని ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నారు. విచారణ చేపట్టిన పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్లు 118, 296, 351 కింద నవీన్ రాజ్ అనుచరులపై కేసు నమోదు చేశారు. పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాలనీ ప్రాణ రక్షణ కాలించాలని బాధితుడు పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేసాడు.

# జాతీయ స్థాయి క్రికెట్ జట్టులో స్థానం పొందిన గంగారం వాసి

**-అండర్ 19 మహిళల వన్డే క్రికెట్ జట్టులో ఎంపిక..**

**-బహుముఖ ప్రతిభతో ముందుకు సాగుతున్న పాల్గుణ రెడ్డి**





**కాటారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగారం గ్రామానికి చెందిన బొమ్మన జైపాల్ రెడ్డి-రాజేశ్వరి కావ్య దంపతుల పుత్రిక శ్లోక పాల్గుణ రెడ్డి క్రికెట్‌తో పాటు అన్ని రంగాల్లో రాణిస్తూ బహుముఖ ప్రతిభను కనబరుస్తుంది. హెచ్ సీఏ తెలంగాణ తరపున బీసీసీఐ తెలంగాణ అండర్-19 మహిళల వన్డే క్రికెట్ జట్టుకు ఎంపికైంది. అలాగే జాతీయ అండర్-14లో అద్భుత ప్రదర్శన కనబరిచి ఐసీఎస్ఐ ఎస్‌జీఆఫ్ఐ భారత జట్టులో స్థానం సంపాదించింది. క్రికెట్ కాకుండా త్రోబాల్, అబాకస్, కూచిపూడి వివిధ రంగాల్లో రాణించిన బహుముఖను పోషిస్తుంది. దుబాయిలో కూచిపూడి నాట్యం చేయగా నాట్య మయూరి ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు అందుకుంది. నిరంతరం తన ప్రతిభను వివిధ రంగాల్లో ప్రదర్శనలను ఇస్తుండగా డిసెంబర్ 13న లక్నోలో ప్రారంభమవుతున్న బీసీసీఐ అండర్-19 మహిళల వన్డే టోర్నమెంట్‌కు ఎచ్‌సీఏ తెలంగాణ తరపున ఎంపిక కావడం, శ్లోక కృషికి వచ్చిన మరో గొప్ప అవకాశం అని గ్రామస్తులు పేర్కొంటున్నారు. జాతీయ స్థాయిలో ఫాల్గుణ రెడ్డి ఎదుగుదల ప్రారంభమైనదని, అండర్-14 వయో విభాగంలోనే లక్నోలో జరిగిన టోర్నమెంట్‌లో మహారాష్ట్రపై కీలక వికెట్లు తీసి ఉమ్మడి తెలంగాణ, ఆంధ్ర జట్టు విజయంలో ఆమె అందించిన సహకారం విశేషంగా నిలిచిందని తెలిపారు. ఆ మ్యాచ్‌లో ఆమె చూపిన ప్రదర్శన కారణంగానే సీఐసీఎస్ఈ బోర్డు నిర్వహించిన ఎంపికలో శ్లోకకు భారత అండర్-14 జట్టులో స్థానం లభించిందని పేర్కొన్నారు. అబాకస్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గణన సామర్థ్యాన్ని రుజువు చేసి కళారంగంలోనూ ఆమె ప్రత్యేక గుర్తింపు పొంది, కూచిపూడి నర్తకిగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్నారు. ఇదే నైపుణ్యానికి గుర్తింపుగా ఆమెకు నాట్య మయూరి ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. అలాగే వ్యక్తిత్వం ప్రజెంటేషన్, వేదికపై ప్రవర్తన వంటి అంశాల్లో సత్తా చాటిన పాల్గుణకు 2024లో మిస్ హైదరాబాద్ బిరుదు లభించడం శ్లోక బహుముఖతను స్పష్టంగా తెలియజేస్తోంది. శ్లోక ఫాల్గుణ రెడ్డి ప్రస్తుతం హైదరాబాద్‌లోని జాన్సన్ గ్రామర్ స్కూల్ ఐసీఎస్‌సీలో 11వ తరగతి చదువుతోంది. తండ్రి జైపాల్ రెడ్డి అర్కిటెక్స్, తల్లి రాజేశ్వరి కావ్య హెచ్‌ఆర్ కన్సల్‌టెంట్‌గా పనిచేస్తూ కూతురు ప్రతిభ వికాసానికి దృఢమైన మద్దతుగా నిలుస్తున్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే అన్ని రంగాల్లో రాణిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్లోక తన లక్ష్యాల గురించి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే ఉన్నతమైన అవకాశాల కోసం శ్రమిస్తున్నాన్నట్లు ఫాల్గుణ రెడ్డి తెలిపింది.




## రేగులగూడెం పంచాయతీ అభివృద్ధికి పాటుపడతా

**-అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం...**

**-కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య తిరుపతమ్మ**

**-ప్రచారంలో ముందు వరుసలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య తిరుపతమ్మ**



**మహాముత్తారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త** రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భూక్య తిరుపతమ్మ బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ప్రచారం నిర్వహిస్తూ వేడుకున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యపడుతుందని ఈసందర్భంగా ప్రజలకు వివరించారు. ప్రచార కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సుజాత, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రెయిన్ ఫీడ్ అవార్డు అందుకున్న కార్తీక్ రావు

**-కాటారం ఆదర్శ హైస్కూల్ కీర్తి పతాకం..**

**-స్కూల్ ఆఫ్ ది ఇయర్‌గా ఆదర్శ హైస్కూల్**

**-తెలంగాణ టాప్-20 స్టేట్ బోర్డ్ స్కూల్స్‌లో స్థానం**

**-అభినందించిన పాఠశాల చైర్మన్ కరుణాకర్ రావు, ప్రిన్సిపల్ కృషిత, విద్యావేత్తలు**




**కాటారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ మరో అరుదైన ప్రతిష్టను సాధించింది. తెలంగాణ రాష్ట్రంలో ఎంపికైన టాప్-20 స్టేట్ బోర్డ్ స్కూల్స్‌లో ఆదర్శ హై స్కూల్ స్థానం సాధించి స్కూల్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. బెస్ట్ అకాడమిక్ ఎక్సలెన్స్ స్కూల్, ఎక్సలెన్స్ ఇన్ లైఫ్ స్కిల్ ఎడ్యుకేషన్, ఎక్సలెన్స్ ఇన్ ఇన్స్పిరేషనల్ లీడర్షిప్ వంటి మూడు విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన చూపినందుకు ఈ గుర్తింపు లభించింది. హైదరాబాద్ హైటెక్స్‌లో శుక్రవారం బ్రెయిన్ ఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈటి టెక్ ఎక్స్ కాన్ఫరెన్స్‌లో ప్రముఖుల చేతుల మీదుగా ఆదర్శ హై స్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక్ రావు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతంలో పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు నాయకత్వంలో గత 36 ఏళ్లుగా విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తు ఆధునిక బోధన విధానాలు, 21వ శతాబ్ద నైపుణ్యాలు, ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెట్టడం వల్ల ఈ గౌరవం లభించిందన్నారు. ఆదర్శ విద్యార్థులు దేశ, విదేశాల్లో అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండడమే దీనికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర స్థాయిలో టాప్-20 స్కూల్స్‌లో ఆదర్శ హైస్కూల్ ఎంపిక కావడం ఈ ప్రాంతానికి గొప్ప గౌరవం అని తెలిపారు. ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులకు కార్తీక్ రావు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత నాణ్యమైన విద్యతో ప్రతి విద్యార్థిని గ్లోబల్ లీడర్‌గా తీర్చిదిద్దడం మా లక్ష ్యం అని స్పష్టం చేశారు. ఆదర్శ విద్య సంస్థకు లభించిన ఈ గౌరవంపై చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ప్రిన్సిపల్ జనగామ కృషిత, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

**చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలకేంద్రానికి చెందిన గాజే రవీందర్ తన రియల్ మీ మొబైల్‌ని శుక్రవారం ఉదయం తన చేను నుండి తన ఇంటికి వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో పడిపోయింది. ఈ మేరకు శుక్రవారం బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేవలం 6 గంటల వ్యవధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సిఈఐఆర్ ఫోర్టల్ ద్వారా గుర్తించిన మొబైల్ ఫోన్‌ను బాధితుడు రవీందర్‌కు ఎస్సై-2 హేమలత చేతుల మీదుగా అందజేశారు. 6 గంటల వ్యవధిలో మొబైల్ ఫోన్‌ను గుర్తించిన కానిస్టేబుల్ లాల్ సింగ్‌ను ఎస్సై హేమలత అభినందించారు.

# గెలుపు బాటలో పయనిస్తున్న చిట్యాల సర్పంచ్ అభ్యర్థి తౌటం లక్ష్మి

**-చిట్యాల మండల కేంద్రంలో భారీ ర్యాలీ...**

**-తరలివచ్చిన మహిళలు, బిఆర్ఎస్ నాయకులు...**

**-అడుగడుగునా ఓటరు మహాశయుల నీరాజనాలు..**





**చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సర్పంచ్ అభ్యర్థి తౌటం లక్ష్మి ్మ గెలుపు బాటలో పయనిస్తున్నారు. గ్రామ అభివబుద్దే ధ్యేయంగా ముందుకు వస్తున్న బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తౌటం లక్ష్మీ ్మకి ఓటర్లు నీరాజనాలు పలుకుతున్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెంకట్రావుపల్లి (సి) నుండి చిట్యాల అంబేద్కర్ సెంటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జై తెలంగాణ అంటూ మహిళలు చేసిన నినాదాలు మిన్నంటాయి. అభివృద్ధి కోసం సర్పంచ్‌గా గెలిపిస్తే అభివృద్ధి చేసి గ్రామ రుణం తీర్చుకుంటానని సర్పంచ్ అభ్యర్థి తౌటం లక్ష్మి ్మ ఓటర్లను కోరారు. అంబేద్కర్ సెంటర్ వద్ద విగ్రహానికి పూలమాలలు వేశారు. చిట్యాల గ్రామ ప్రజలు కోరుకున్న విధంగా అభివృద్ధి బాటలు వేస్తామని హామీలు ఇచ్చారు. తమపై నమ్మకంతో తనకు మద్దతు పలుకుతున్న బిజెపి నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తనను ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం తమ కుటుంబం పాటుపడడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. గ్రామంలో అపష్కృతంగా ఉన్న సమస్యలను ఎజెండాగా తీసుకొని, పూర్తి చేస్తామని తెలిపారు. తమపై, తమ కుటుంబ సభ్యులపై చేస్తున్న ఆరోపణలను నమ్మరాదని తెలిపారు. తనపై నమ్మకంతో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు వేల్పుల రాజ్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, కనకం తిరుపతి, అల్లం తిరుపతి, బుర్ర రఘు, సరోజన, లక్ష్మి ్మ, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తా

**-స్టూల్ గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలి**

**-మద్దులపల్లి 3వ వార్డు అభ్యర్థి పాడి రమేష్**



**కాటారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త** గ్రామ సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని మద్దులపల్లి 3వ వార్డు అభ్యర్థి పాడి రమేష్ కోరారు. వార్డు సభ్యునిగా తనను గెలిపిస్తే వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటర్లను తమ అమూల్యమైన ఓటు 'స్టూల్' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డు అభివృద్ధికూ అహర్నిషలు పాటుపడుతానని, ప్రజా సేవ కోసం నిత్యం మీలో కలిసి ఉంటానని, ఇకపై కూడా ప్రజల సమస్యలు నా సమస్యలుగా భావించి అందరికీ చేదోడు వాదోడుగా ఉంటానని పేర్కొన్నారు. మద్దులపల్లి గ్రామ పంచాయతీ 3వ వార్డు సభ్యునిగా గెలిపించి అభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యంగా పని చేసే అవకాశం ఇవ్వాలని, 'స్టూల్' గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని ఓటర్లను అభ్యర్థించారు.

# ఎన్నికలంటే డబ్బు..మద్య మేనా

**భవిష్యత్తు బాధ్యతపై సోయి లేకుంటే ఎలా..!**

**ఓటర్ ఓటు విలువ తెలుసుకునేదెప్పుడు.**

. .ఏన్కూరు,డిసెంబర్ 12, ప్రభాతవార్త

:మండలంలో ఎన్నికల ప్రచారం రోజురోజుకు వేడెక్కుతున్నా..క్షేత్రస్థాయిలో ప్ర చార సరళి పై తీవ్రమైన సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎన్నిక ల ప్రవర్తనా నియమావళిని ఎంతవరకు పాటిస్తున్నారు? ప్రచారంలో డబ్బు.. మద్యం పంపిణీ జరుగుతోందా? అన్న విషయాలపై బాధ్యత వహించాల్సి న ఎన్నికల అధికారుల పర్యవేక్షణ ఏ మేరకు ఉందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది.ఎన్నికలంటే ధనం..ధనం లేనిదే బయట అడుగుపెట్టలేని పరిస్థితి.. అలాంటి అభ్యర్థులు విచ్చలవిడిగా ఖర్చు పెడతారు..మండల వ్యాప్తంగా ప్ర చారం ఏవిధంగా జరుగుతుంది? చూడవలసిన బాధ్యత ఎలక్షన్ అధికారు లకు ఉందా..? లేదా? అని స్థానిక ప్రజలు..మేధావులు ప్రశ్నిస్తున్నారు.నిజాని కి..ఎన్నికల ప్రక్రియ సక్రమంగా..నిబంధనలకు అనుగుణంగా జరిగేలా చూడా ల్సి న పూర్తి బాధ్యత అధికారులదే.వారి నిఘా లోపించడం వల్లనే అనైతిక ప ద్ధతులకు తావు లభిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఎన్నికలంటే కేవలం..డబ్బు..మద్యం..కాదు..!నేటి ఎన్నికలు డబ్బు..మద్యానికే పరిమితమవుతున్నాయా అనే బాధాకర మైన వాస్తవాన్ని ప్రజలు గమనిస్తున్నారు.భవిష్యత్తు..బాధ్యతపై సోయి లే కుంటే ఎలా..! అని నిట్టూరుస్తున్నారు.ప్ర జాస్వామ్యంలో ఎన్నికలు అనేవి ఐ దేళ్ల భవిష్యత్తును నిర్ణయించే అతి పవిత్రమైన ప్రక్రియ..డబ్బు..ప్రలోభాలకు లొంగి ఓటు వేయడం అంటే వేయడం అంటే..మన భవిష్య త్తును మనమే తా కట్టు పెట్టుకోవడమే అవుతుం దని గుర్తించాలి.ఓటరు మేలుకో..నిజమైన నాయకుడిని ఎంచుకో.. నిజమైన మార్పు రావాలంటే..ఓటర్ తన బాధ్యతను గుర్తించాల్సి న సమయ ము ఆసన్నమైంది.

మనం ఎంచుకునే నాయకుడు..కేవలం ఎన్నికలప్పుడే కా కుండా..ఎల్లప్పుడూ జనాలకు అందుబాటులో ఉంటూ..సేవ చేసే నాయకు డు ఎవరో..గుర్తించాల్సి న బాధ్యత పూర్తిగా ఓటర్ పైనే ఉంది.నాయకుల వా రి ఆలోచనలు..వారు గ్రామాల అభివృద్ధి కోసం గతంలో చేసిన కృషిని తెలు సుకోవాలి.ఓటర్ ఓటు విలువ తెలుసుకునేది



ఇంకెప్పుడు..?ఈ సమాధానం ఇప్పుడే దొరకాలి.మన ఓటుతో వ్యక్తిగత లాభాల కన్నా..గ్రా మం అభివృద్ధి చెందుతుందా..లేదా అన్నదానిపై దృష్టి పెట్టాలి.యువతే కీలకం..ఓటు విలువను తెలుసుకో..! ముఖ్యంగా నేటి యువతపైనే గ్రామ భవిష్యత్తు ఆధారపడి ఉంది.బాధ్యతగా ఓటు వేయడం..సరియైన నాయకుడిని ఎంచుకోవడం ద్వారానే గ్రామాలు అ భివృద్ధి చెందుతాయి.కేవలం సోషల్ మీడియా పోస్టులు..వారిచ్చే హామీలను నమ్మకుండా.. అభ్యర్థుల నిజాయితీని..సేవ స్ఫూర్తిని పరిశీలించాలి.యువత మేలుకో..ఓటు విలువ తెలుసుకో అన్న నినాదం ఇప్పుడు ప్రతి ధ్వనించాలి.. ప్రలోభాలకు దూరంగా ఉండి.. నిస్వార్థ సేవకులను ఎన్నుకుంటేనే..మండలం అభివృద్ధి పథములో పయనిస్తుంది.ఇందుకు అధికారులు తమ నిఘా పెం చాలి.యువత తమ బాధ్యతను నిష్పక్ష పాతముగా అభివృద్ధిని దృష్టిలో పె ట్టుకొని నిర్వర్తించాలి.

# గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాతంగా జరపాలి



దుగ్గొండి,డిసెంబర్ 12,ప్రభాతవార్త

రెండవ విడుత సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాతంగా నిర్వహించాలని నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల పోలింగ్ బాక్స్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 14న జరిగే గ్రామపంచాయితీ ఎన్నికల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ బూతుల వద్ద మౌలిక వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రావు,ఎంపిడిఓ డాక్టర్ అరుంధతి,ఎమ్మార్వో రాజేశ్వర్‌రావు, పంచాయితీ కార్యదర్శి కొండల్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం సమావేశం జరిగింది.నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, సూపర్‌డెంట్ రవికుమార్, ఎంపిఓ శ్రీధర్, ఏపిఓ శ్రీనివాస్, ఈసీ రాజు పాల్గొన్నారు.

# మండలంలో ముగిసిన ప్రచారం

నడిగూడెం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం మండలంలో ముగిసింది. మండలంలో రెండవ విడత పోలింగ్ ఈనెల 14న జరగనుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఒక్కొక్క వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో 16 గ్రామపంచాయతీలకు పోలింగ్ జరగనుంది. వారం రోజులుగా ప్రచార పర్వంలో నిమగ్నమైన వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారానికి తెరవేశారు. మైకులతో మారుమోగిన వీధులన్నీ ప్రచారం ముగియడంతో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. మండలంలో ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ, సిపిఎం పార్టీలు పోటీలో ఉన్నాయి. ఇప్పటికే రెండు పర్యాయాలు ప్రచారం చేపట్టారు. ఇక పోలింగ్కు సిద్ధమవుతున్నారు. 16 గ్రామపంచాయతీలలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. నేడు మండల కేంద్రంలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసేందుకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల వరకు పోలింగ్ సిబ్బంది మండల కేంద్రానికి చేరుకోనున్నారు. సాయంత్రానికి ఆయా గ్రామాలకు పోలింగ్ సిబ్బంది వెళ్లే విధంగా రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. భారీ బందోబస్తు నడుమ ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల్లో వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. సమస్య ఆత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయనున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు ఒకవైపు అధికారులు మరోవైపు పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.

# ఐదుసార్లు ఏకగ్రీవం

నడిగూడెం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :

మండలంలోని శ్రీరంగాపురం గ్రామపంచాయతీ ఇప్పటివరకు ఐదుసార్లు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవమైనది. గ్రామస్తులంతా ఐక్యతగా ఉండి ఐదు పర్యాయాలు సర్పంచి వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతము పాటిబండ్ల రుక్మిణి ని సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో 980 మంది ఓటర్లు ఉన్నారు. 1981లో జరిగిన ఎన్నికల్లో బొడ్డుపల్లి గోపయ్య సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1990లో కొల్లు నాగేశ్వరరావు 2001లో కొల్లు రామారావు 2006లో మొక్క వెంకటరమణ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతము పాటిబండ్ల రుక్మిణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామస్తులంతా ఐక్యతతో గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నారు. గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు జరుగుతుంది.

# గ్రామాలకు చేరుకుంటున్న వలస ఓటర్లు

నడిగూడెం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

:పనుల నిమిత్తం ఉపాధి కోసం గ్రామాలను వీడి వెళ్లిన వలస ఓటర్లు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా స్వగ్రామాలకు చేరుకుంటున్నారు. వివిధ పార్టీల అభ్యర్థులు వలస ఓటర్లను రప్పించేందుకు కొందరికి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. గ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో ప్రతి ఓటు కీలకమైనందున వాహనాలు పంపి వివిధ ప్రాంతాల నుంచి రప్పిస్తున్నారు. పనుల నిమిత్తం విజయవాడ, హైదరాబాదు, సూర్యాపేట, నల్లగొండ, చౌటుప్పల్ తదితర దూర ప్రాంతాలకు వెళ్లారు. ఏ ఓటరు ఏ గ్రామంలో ఉన్నారు వివరాలను సేకరించి ఫోన్లో మాట్లాడి ఓటు వేసేందుకు రావాలని సమాచారం ఇచ్చారు. దీంతో ఈనెల 14న పోలింగ్ ఉండడంతో వలస వెళ్లిన వారంతా గ్రామాలకు చేరుకుంటున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రింటర్ అందజేత.

ఏన్కూరు,డిసెంబర్ 12, ప్రభాతవార్త

:మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు చదువుకున్న ఏన్కూరు మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామానికి చెందినపూ ర్వ విద్యార్థి గంగవరపు రమేష్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రింటర్ ను అందజేశాడు.తాను చదువుకున్న జూనియర్ కళాశాల ఎలా ఉన్నదని..చూ డటానికి వచ్చిన పూర్వ విద్యార్థి గంగవరపు రమేష్ కళాశాలకు వచ్చి కళాశా ల స్థితిగతులను ప్రిన్సిపాల్ సింహాచలం ను అడిగి తెలుసుకున్నాడు.జూని యర్ కళాశాల లో ప్రింటర్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని కళాశాల ప్రిన్సిపాల్




సింహాచలం పూర్వవిద్యార్థి దృష్టికి తీసుకెళ్లాడు.వెంటనే స్పందించి న పూర్వ విద్యార్థి గంగవరపు రమేష్ తాను చదువుకున్న జూనియర్ కళాశా లకు తనకు చేతనైనంత సహాయం అందించాలనే ఉద్దేశంతో తన సొంత ఖ ర్చులతో అప్పటికప్పుడే ఆన్ లైన్ లో కొత్త ప్రింటర్ ఆర్డర్ చేసి రూ.పది వేలు రూపాయలు విలువగల ప్రింటర్ ను కళాశాలకు అందజేశాడు.అట్టి ప్రింటర్ ను జూనియర్ అసిస్టెంట్..యం లావణ్య ప్రింటర్ ను అందుకున్నారు.కళా శాల ప్రిన్సిపాల్ సింహాచలం కోరిక మేరకు పూర్వ విద్యార్థి రమేష్ తక్షణమే ప్రింటర్ ఆన్ లైన్ ద్వారా ఇప్పించడంతో కళాశాల సిబ్బంది..ఆధ్యాపక..ఆ ధ్యాపకేతర బృందం..పూర్వ విద్యార్థి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.గత 30 ఏళ్ల క్రితం చదువుకున్న జూనియర్ కళాశాలలో చదువుకున్న గంగవరపు రమేష్..అట్టి కళాశాలను గుర్తుంచుకొని తనకు చేతనైనంత సహాయం చేయ డం వల్ల అతని పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# విలేకరి గుడెల్లికి మాతృవియోగం

కారేపల్లి : డిసెంబర్ 12 ప్రభాతవార్త



కారేపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు గుడెల్లి శ్రీనివాసరావుకు శుక్రవారం మాతృవియోగం కల్గింది. గుడెల్లి సోమమ్మ(85) వృద్ధాప్య అనారోగ్యంతో బాధపడుతుంది. పరిస్థితి విషమించి అమె మృతి చెందారు. మృతురాలికి కుమారుడు గుడెల్లి శ్రీనివాసరావు జనం సాక్షి విలేకరిగా పని చేస్తుండగా ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సోమమ్మ మృతదేహాన్ని కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు కొండపల్లి వెంకటేశ్వర్లు, కోశాదికారి పాలిక శ్రీను, కార్యదర్శి బాదావత్ రాము, ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బానోత్ బాలు, సీనియర్ జర్నలిస్టులు అనంతారపు వెంకటాచారి, ఏపూరి లక్ష్మినారాయణ, పగడాల నాగేశ్వరరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళ్లు ఆర్పించారు.

# మండలానికి చేరిన బ్యాలెట్ బాక్స్‌లు

కారేపల్లి డిసెంబర్ 12 ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ మూడో విడుత ఎన్నికలు ఈనెల 17 నిర్వహించటానికి అధికారులు సన్నహాలు చేస్తున్నారు. దానిలో భాగంగా శుక్రవారం సింగరేణి మండలానికి బ్యాలట్ బాక్స్ లు వచ్చాయి. వాటిని ఎన్నికల సామాగ్రి పంపిణి, స్వాధీన కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిల్వచేశారు. ప్రత్యేక వాహనంలో జిల్లా అధికారుల పర్యవేక్షణలో వచ్చిన 370 బ్యాలట్ బాక్స్ లు మండల కేంద్రానికి చేరుకున్నాయి. బ్యాలెట్ బాక్స్ లను ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ దగ్గరుండి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. ఈనెల 17వ తేదీన జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ఎటువంటి ఊరేగింపులకు అనుమతి లేదు

వైరా టౌన్ డిసెంబర్ 12 (ప్రభాతవార్త)




మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు వైరా మండలంలో ప్రశాంతంగా జరగటానికి సహకరించిన ప్రజలకు మరియు రాజకీయ పక్షాలకు వైరా ఎస్సై పి రామారావు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించి ఈనెల 17వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎటువంటి ఊరేగింపులకు విజయోత్స వ ర్యాలీలకు అనుమతి లేదని ఎవరైనా ఉల్లంఘిస్తే అట్టి వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా సంబంధిత గెలుపొందిన అభ్యర్థిపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గెలుపొందిన అభ్యర్థులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వైరా మండలంలోని 16 మంది బీజే యజమానులను గతంలోనే వినాయక నిమజ్జనాల సందర్భంగా ఆరు నెలల పాటు సత్ప్రవర్తన కొరకు నిబంధనను ఉల్లంఘించకుండా లక్ష రూపాయల పూచికతతో బైండోవర్ స్థానిక తహసిల్దార్ ఎదుట చేపించామని. అట్టి బైండోవర్ ఫిబ్రవరి నెల వరకు అమలులో ఉంటుంది కాబట్టి నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా డీజే యజమానులను ఈరోజు పోలీస్ స్టేషన్కు పిలిపించి వారికి తెలియజేశామని సమీప మండలాల నుంచి ఎవరైనా డిజె తీసుకుని వస్తే అట్టి వాహనాలు జప్తు చేయబడతాయని ఈ సందర్భంగా తెలిపారు అందరూ కూడా ఎన్నికల కోడ్ పూర్తయ్యేంతవరకు నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా కోరారు.

# ప్రతి పౌరుడి భద్రత మా బాధ్యత వేగం కన్నా ప్రాణం మిన్న

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త**



నెమ్మదిగా వెళ్దాం రోడ్ ప్రమాదాలను తగ్గిద్దాం శితాకాలం ప్రారంభమైనందున ఉదయం-రాత్రి సమయంలో తీవ్ర పొగమంచు (ఫాగ్) ఏర్పడుతున్న నేపథ్యంలో వాహనదారులు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తప్పనిసరిగా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సూచనలు విడుదల చేశారు. శితకాలం పొగమంచు కారణంగా ప్రమాదాలు జరగకుండా వాహనదారులు పాటించాల్సిన సూచనలు1. ఫాగ్ లైట్లు, హెడ్ లైట్లు తప్పనిసరిగా ఆన్‌లోనే ఉంచాలి. 2. వాహనాన్ని నెమ్మదిగా నడపాలి ఓవర్ స్పీడ్ చేయకూడదు తద్వారా వల్ల ప్రమాదాలు తగ్గుతవి. 3. పొగమంచు కారణంగా వాహనాలు కనిపించకపోవచ్చు కావున ముందు వెళ్తున్న వాహనానికి కనీస సురక్షిత దూరం పాటించాలి. 4. రోడ్డు పక్కనున్న మార్కింగ్ లైన్స్‌ను దాటకుండా నడపాలి. 5. ఇతరు వాహనదారులను అప్రమత్తం చేయడానికి హారేన్ ను ఉపయోగించాలి. 6. ఇండికేటర్లు సరిగా పనిచేస్తున్నాయో ముందుగా చెక్ చేసుకోవాలి. మూల మలుపుల వద్ద ముందస్తుగానే ఇండికేటర్స్ ను వాడాలి7. ఎక్కువ పొగమంచు ఉన్నప్పుడు హై బీమ్ ఉపయోగించవద్దు, అది ఎదురు వచ్చే వారికి విజిబిలిటీ తగ్గిస్తుంది. 8. టైర్లు, బ్రేకులు, వైపర్లు ముందుగానే చెక్ చేసుకోవాలి. 9. అవసరం లేకుండా రోడ్డు పక్కన వాహనాలు ఆపవద్దు. ఆపాల్సి వస్తే హెజర్డ్ లైట్లు ఆన్ చేయాలి. 10. డ్రైవర్లు పూర్తిగా అప్రమంత్తముగా ఉండాలి. నిద్రలేమీతో గాని తాగిన మత్తులో గానీ డ్రైవింగ్ చేయవద్దు. 11. ఉదయం పూట వాకింగ్ చేసేవాళ్ళు హైవేలపై వాకింగ్ చేయరాదు నిర్ణత మైదానలలో మాత్రమే వ్యాయామం చేసుకోవాలి.

### ప్రజలకు ఎస్ పి సూచనలు

వింటర్ ఫాగ్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఉదయం 5 నుండి 8 గంటల మధ్య, రాత్రి 8 తర్వాత ప్రయాణాలు వద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణం చేయాలని, కుటుంబ సభ్యులు ముఖ్యంగా పిల్లలు మరియు వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ప్రతి పౌరుడి ప్రాణ భద్రత మా ప్రాధాన్యత. పొగమంచు సమయంలో విజిబిలిటీ తగ్గడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి వాహనదారుడు సూచనలు తప్పనిసరిగా పాటించాలి. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా 112 నంబర్‌కు వెంటనే ఫిర్యాదు చేయగలరని ఎస్ పి తెలియచేసారు.

# ట్రాఫిక్ జాం సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించిన జిల్లా ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాధ్

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త**



మహావీర్ పార్కింగ్ నుండి వెంగలాపూర్ వయ గోనెపల్లి గోనెపల్లి నుండి కొండపర్తి కాల్వపల్లి నుండి కన్నెపల్లి ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలన. మేడారం జాతర సమయంలో భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసే నేపథ్యంలో, ఎలాంటి ట్రాఫిక్ జామ్ జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఇవాళ మేడారం మహావీర్ పార్కింగ్ నుండి గోనేపల్లి,- వేంగలాపూర్ మార్గం, అలాగే గోనేపల్లి - కొండపర్తి మార్గం వరకు ట్రాఫిక్‌కు ప్రత్యామ్నాయ మార్గాలుగా ఉపయోగించే వీలును పరిశీలించారు. మహావీర్ పార్కింగ్ నుండి గోనేపల్లి - వెంగలాపూర్ రూట్ పై రహదారి వెడల్పు, మలుపులు, సేఫ్ జోన్‌లు, ట్రాఫిక్ డైవర్షన్‌కు అనుకూల ప్రాంతాలను పరిశీలించారు. అనుకూల పరిస్థితుల్లో గోనేపల్లి - కొండపర్తి రూట్ ను కూడా ఉపయోగించే అవకాశాన్ని పరిశీలించారు. రోడ్డులో ఉన్న చిన్న చిన్న అడ్డంకులు, చీకటి ప్రాంతాలు, ఎత్తు వంపులను వెంటనే తొలగించేందుకు సూచనలు చేశారు. మేదారం జాతర సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరిన్ని ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. భక్తుల రద్దీ అధికమయ్యే సమయాల్లో ఈ ప్రత్యామ్నాయ రూట్లను ఉపయోగించి ట్రాఫిక్‌ను సజావుగా నడపాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మార్గ మధ్యంలో సైన్ బోర్డ్స్, రేడియం స్టికర్స్, సిగ్నలింగ్ టీమ్స్, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ములుగు రవీందర్ సిఐ పస్రా దయాకర్ ఎస్ ఐ లు సిబ్బంది పాల్గొన్నారు

# ముగిసిన ఎన్నికల హడావుడి

### మండలంలో అధికార పార్టీ దే హవా .

### సర్పంచుల పనితీరు కోసం ఎదురుచూపు



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** గత రెండు సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న గ్రామ పంచాయితీల ఎన్నికలు బుధవారం అర్ధరాత్రి 11 గంటల వరకు గోవిందరావుపేట మండలంలో హడావుడి, ఉత్కంఠతో జరిగినాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ప్రచారం మొదలవగా డిసెంబర్ 9వ తారీఖు నాటికి ప్రచారం ముగించగా, బుధవారం నాడు గోవిందరావుపేట మండలంలో మొదటి విడత ఎన్నికలు బుధవారం ఉదయం నుండి అర్ధరాత్రి 11 గంటల సమయం దాకా ఎన్నికల లెక్కింపు భారీ బంధస్తుల మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసినాయి. గోవిందరావుపేట మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా 15 గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గ్రామపంచాయతీ కుర్చీలను కైవసం చేసుకోగా, మిగిలిన మూడు బిఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచ్ కుర్చీలను కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, గ్రామపంచాయతీలలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఉంటేనే అభివృద్ధి ఎంతో బాగుంటుందని ప్రజలు ఎంతో విశ్వసనీయంగా కాంగ్రెస్ అభ్యర్థులకే ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించినారు. మండలంలో నాలుగు గ్రామపంచాయతీలు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా మిగిలిన గ్రామపంచాయతీలలో ఎన్నికలు పోటా పోటీగా జరిగినాయి. గత రెండు సంవత్సరాల నుండి ఎన్నికలు జరగక, ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటూ పడిపోవడం, కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడం వలన గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి ఎక్కడ కనబడకుండా పోయింది. ఈసారి ఎన్నికలలో ఎక్కువ శాతం కాంగ్రెస్ అభ్యర్థులు మరియు మహిళ అభ్యర్థులే ఎన్నికవ్వడం వలన పరిపాలన మీద ఎలాంటి అవగాహన లేని వారే ఉన్న, వారి పరిపాలన ఎలా ఉండబోతుంది ఎప్పుడు నుండి మొదలవుతుంది అని మండల ప్రజలు ఎంతో ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు. మండలం లోని గ్రామాల ప్రజలు ఓటు వేసి అధిక మెజారిటీతో ఎన్నుకున్న గ్రామ సర్పంచి అభ్యర్థులు వారి గ్రామాలను ఎంతో అభివృద్ధి జరిగేలా చూడాలి అని వారు కోరుకుంటున్నారు.

# వాహనాల తనిఖీ

**బీబీనగర్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. జిల్లా సరిహద్దులోని కొండమడుగు మెట్టు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో సీఐ ప్రభాకర్ రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా, జరగేలా ప్రతి ఒక్కరు సహ కరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. హైదరాబాద్ - యాదాద్రి జిల్లా సరిహద్దు కావడంతో అభ్యర్థులు మద్యం, నగదు, బహుమతులు రవాణా చేసే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ములుగు వార్త

## పోక్సో కేసు నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష

### కేసు దర్యాప్తు, కోర్టు లైజనింగ్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త** ములుగు జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం (Fast Track POCSO Court) లో నేడు జరిగిన విచారణలో న్యాయస్థానం అత్యంత కీలక తీర్పును ప్రకటించారు. 2020లో ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన శిక్ష విధించబడింది. ఫిర్యాదుదారుడు: కొండబోయిన మహేందర్ శీ/o సురయ్యా, వయసు 35 సంవత్సరాలు కులం: ముదిరాజ్ వృత్తి: ళిగిది బస్ కండక్టర్ రెసిడెన్స్: బండారుపల్లి గ్రామంఆరోపితుడు:ఎల్పుల రవి తే శీజ/o సారయ్యా, వయసు 20 సంవత్సరాలు ,వృత్తి: ఆటో డ్రైవర్ రెసిడెన్స్: బండారుపల్లి, ములుగు మండలం ములుగు జిల్లాఆరోపితుడికి పోక్సో కేసులో దోషిగా తెలినందున న్యాయమూర్తి సూర్య చంద్రకళ నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 6,000/ జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు. కాగా కేసు విచారణలో దర్యాప్తు అధికారులుగా ఉన్న దొంటే వీ. ఫణి ఎస్ ఐ 2వ దర్యాప్తు అధికారిగా: కె. దేవేందర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ కోర్ట్ మానిటరింగ్ ఆఫీసర్ డి ఎస్ పి కిషోర్ కోర్ట్ లియాసోనింగ్ అధికారి ఎస్ ఐ లక్ష్మణ్ కోర్ట్ సి డి ఓ స్రవంతి, ఎస్ పి అభినందించారు. మైనర్ పిల్లలపై నేరాలకు పాల్పడితే ఊక్షించేది లేదు. భాధితులకు న్యాయం కల్పించడానికి పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ ఉంట్టుంది ఇలాంటి నేరాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

## దివ్యాంగులలకు పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :**



స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లో నిలబడకుండా నేరుగా ఓటు వేసేలా ఏర్పాట్లు చేసి ఎన్నికల అధికారులు సహకరించాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్ కోరారు. అలాగే దివ్యాంగులకు వృద్ధులకు వీల్ చైర్ సౌకర్యం కల్పించి త్వరగా ఓటు హక్కు కల్పించుకునే అవకాశం ఇవ్వాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులందరూ తమ ఓటును తప్పకుండా ఉపయోగించుకోవాలని కోరారు.

## బాలాజీ నగర్ గ్రామ సర్పంచ్ గా మాలోత్ గాంధీ



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా మాలోత్ గాంధీ బి.ఆర్.ఎస్ పార్టీ నుండి ఎన్నికయ్యారు. శుక్రవారం గాంధీ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు గ్రామ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నూటికి నూరు శాతం అమలుపరుస్తానని అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నన్ను ఆదుకొని ఆదరించి గెలిపించిన గ్రామపంచాయతీ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. 156 ఓట్ల ఆధక్యంతో గెలిపించిన ప్రజల నమ్మకాలను వమ్ము చేయకుండా గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న గాంధీ ఇప్పుడు సర్పంచ్ గా ఎంపిక కావడం గ్రామ ప్రజల స్వాగతిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఇద్దరి సస్పెండ్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన పార్టీకి చెందిన ఇరువురు వ్యక్తులను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాలోత్ గాంధీ అన్నారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పోరిక స్వామి తేజావత్ హరి సింగ్ లను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి

.. ఆశీర్వదించి గెలిపిస్తే.. అభివృద్ధి మీ వెంటే

కత్తెర గుర్తుకు ఓటు వేసి సుగుణ స్వామిని గెలిపించండి..

మంత్రి సీతక్క



**వెంకటాపూర్ రామప్ప (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ప్రభుత్వ సంక్షేమ పథకాలతో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రజలను కోరారు. గురువారం వెంకటాపూర్ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుగుణ స్వామి మద్దతుగా సీతక్క ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ... వెంకటాపూర్ మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తద్వారా మహిళలకు, యువతకు, పేదలకు, అన్ని వర్గాల వారికి అభివృద్ధి పథకాలు అందేలా తగిన కృషి చేస్తామని, విద్యా వైద్యరంగంలో క్రీడలలో వెంకటాపూర్ మండల కేంద్రానికి అవసరమైన రీతిలో అభివృద్ధి పథకాలను అందజేసి జిల్లాలోని మండల కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. ఈ మండలాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేసేందుకు ప్రజలు సానుకూలంగా ఆలోచించి సరైన నిర్ణయాన్ని తీసుకుని కత్తెర గుర్తుపై ఓటేసి సుగుణ స్వామి ని గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి, నాయకులు మిల్కూరి ఐలయ్య, భగవాన్ రెడ్డి, శ్రీనివాస్, మామిడి శెట్టి కోటి , కూరెల్లి రామాచారి,మండల నాయకులు ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదు..

-వైద్య సేవల రుసుము తెలిసేలా చార్జీల పట్టిక ప్రదర్శించాలి...

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓ సి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతులు లేకుండా ఎలాంటి ప్రైవేటు ఆసుపత్రులు క్లినిక్‌లు నిర్వహించరాదని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులను ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు ఇవ్వాలని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆస్పత్రుల వద్ద తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆసూపత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు రాసే చీటీలో కాంపో జిషన్‌తో పాటు మందుల వివరాలు అర్థమయ్యేలా పెద్ద అక్షరాల(క్యాపిటల్ లెటర్స్ )తో రాయాలన్నారు. వైద్య సేవల రుసుము తెలిసేలా చార్జీల పట్టిక ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు పడాల అశోక్ కుమార్, విజయలక్షి ్మ, అదనపు ఎస్పీ నరేష్, డీఎంహెచ్ఓ డాక్టర్ చల్లా మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీదేవి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కిరణ్, డెమో శ్రీదేవి పాల్గొన్నారు.

# నిషేదం సరే.. నియంత్రణ ఏది.

అధిక తాగుడు వద్దు.. ఆరోగ్యమే ముద్దు..
స్థానిక సమరంలో మద్యం పంపిణీలో అడ్డుకట్ట పడేనా..
మద్యంకు బానిసై యువత చిన్నాబిన్నం..

**సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త**

మునుగోడు నియోజకవర్గంలోని వైన్ షాపుల నిర్వాణ విషయంలో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన సూచనలు మూనాళ్ల ముచ్చటగానే మిగిలింది. మొదటి నుంచి మునుగోడులో మద్యం షాపుల నిర్వాహణ యావత్ తెలంగాణ రాష్ట్రంలో మద్యం పాలసీ ఒకలా ఉంటే మునుగోడులో మాత్రం తాను చెప్పిన విధంగానే మద్యం షాపుల యజమానులు నడుచుకోవాలని హుకూం జారీ చేశారు. అనుకున్నట్లుగానే మద్యం టెండర్లు దక్కించుకున్న యజమానులు స్థానిక ఎమ్మెల్యేను కలిసి తాము చెప్పిన విధంగానే నడుచుకుంటామని, ఊరి బయటే షాపుల నిర్వాహణ చేపడతామని, మధ్యాహ్నాం ఒంటి గంట తర్వాతే షాపులు ప్రారంభించి ఆరు గంటల సిట్టింగ్ రూములకు అనుమతి ఇస్తామని కొత్తగా టెండర్లు దక్కించుకున్న యజమానులు హామీ ఇచ్చారు. కానీ రోజులు గడుస్తున్న కొద్ది ఎమ్మెల్యే ఆంక్షలను తుంగలో తొక్కి మద్యం షాపుల నిర్వాహకులు మునుగోడులో సైతం రాష్ట్రంలో ఉన్న మద్యం పాలసీనే అమలు చేస్తున్నారు.

### నిషేదం సరే.. నియంత్రణ ఏది..

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో బెల్టు షాపులను నిషేదించాలని, నిషేదించిన గ్రామాలకు తాను వ్యక్తిగతంగా పారితోషకాలను అందిస్తానని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పదే పదే చెబుతూ వచ్చారు. ఆ సమయంలో ఎమ్మెల్యే ఇచ్చిన సూచనకు ప్రజలు, మేధావుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. మద్యం నిషేదంతో గ్రామాలు, మద్యంకు బానిసలైన కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని భావించారు. కానీ అందుకు బిన్నంగా గ్రామాల్లో బెల్టు షాపుల నియంత్రణను అరికట్టడంలో ఎక్సైజ్ అధికారులు విఫలం చెందారని ప్రజల నుంచి బలమైన ఆరోపణలు లేకపోలేదు. తిరిగి గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుందని, ఆమ్యామ్యాలకు పాల్పడుతున్న ఎక్సైజ్ అధికారులు ఎమ్మెల్యే మాటలను పెడ చెవిన పెట్టి బెల్ట షాపుల నిర్వాహకులకు కొమ్ము కాస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు.

### స్థానిక సమరంలోనైనా మద్యంకు అడ్డుకట్ట పడేనా..

అధిక తాగుడు వద్దు.. ఆరోగ్యమే ముద్దు.. అనే నినాదంతో స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి గ్రామాల్లో బెల్టుషాపులను నిషేదించాలని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదని మేధావి వర్గాలతో పాటు యువత పేర్కొంటుంది. కాగా గతంలో జరిగిన ఎన్నికల సమయాల్లో యువత మద్యంకు బానిసలై ఎన్నికల అనంతరం మద్యం కోసం తప్పుడు మార్గాలను అన్వేశించి ఆ కుటుంబాలు చిన్నబిన్నం కావడంతో పాటు మద్యంకు బానిసలై మద్యం తీసుకునేందుకు డబ్బులు లేక, ఉపాధి లభించక తల్లి దండ్రులను వేదింపులకు గురి చేసి దొంగతనాలకు పాల్పడుతున్న సంఘటనలు లేకపోలేదు. ఇకనైనా ఈ దఫా జరుగుతున్న స్థానిక సమరంలో అభ్యర్థులు మద్యం, డబ్బులు పంపిణీ చేయకుండా ఎమ్మెల్యే చొరవ చూపాలని మేధావి వర్గాలు కోరుతున్నారు.

ఎక్సైజ్ అధికారుల కన్ను సన్నల్లోనే గ్రామాల్లో అనధికార బెట్టు షాపులు..

గ్రామీణ ప్రాంత ప్రజలను ఆరోగ్యంగా, ఆర్థికంగా చిన్నా బిన్నం చేస్తున్న మద్యం, అధిక తాడుగుకు అడ్డుకట్ట వేయాలన్న ఉద్దేశంతో బెట్టు షాపుల నియంత్రణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నియొజకవర్గంలో నియంత్రణకు సంకల్పంచారు. సంకల్పం మంచిదే అయినప్పటికీ అందుకు భిన్నంగా ఎక్సైజ్ అధికారులు తూట్లు పొడుస్తున్నారు.. మద్యం షాపుల నుంచి కాటన్ల కొద్ది మద్యంను బయటికి పంపించకుండా అరికడితే చాలు గ్రామాల్లో మద్యం లేకుండా చేయవచ్చని, ఆ పని చేయకుండా ఎక్సైజ్ అధికారులు మద్యం షాపు నిర్వాహకులకు సహకరిస్తూ అనధికారికంగా గ్రామాల్లో వైన్స్ షాపులను తలపించేలా బెట్టు షాపుల నిర్వాహణ జరుగడం గమనార్హం.

## ఏటూర్‌నాగారం వార్త

## ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ర్యాండమైజేషన్ నిర్వహణ పూర్తి


–జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో** రెండవ విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 14వ తేదీన జరుగనున్న భూపాలపల్లి, టేకుమట్ల, చిట్యాల, పలిమెల మండలాలల్లో ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిలకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు తెలిపారు. మండలం వారిగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ విధులు నిర్వర్తించు పిఓ, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించామన్నారు. ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియలో మినహాయింపు కల్పించామని తెలిపారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందిని కేటాయించినట్లు ఆయన స్పష్టంచేశార. 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపామని తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు పడాల అశోక్ కుమార్, విజయలక్షి ్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కర్కపల్లి నూతన సర్పంచ్ లక్ష్మీ..

**భూపాలపల్లి(గణపురం), డిసెంబర్ 12, ప్రభాతవార్త**



భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యనారాయణ రావును కలిసిన కర్కపల్లి సర్పంచ్ అంబాల లక్షి ్మ-సాంభయ్యులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ నెల 11న తొలి దశ జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కర్కపల్లి గ్రామానికి చెందిన అంబాల లక్ష్మీ-సాంభయ్య గెలపొందారు.వారిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. వారి వెంట ఉప సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ నగేష్, సాయిని నాగేశ్వరావు, రామారావు, లింగయ్యతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు సర్పంచ్ గా గెలిపిస్తే తోట నాగరాజు అహర్నిశలు గ్రామ అభివృద్ధికి తోడ్పడుతాడు

### స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ డిసెంబర్ (ప్రభాతవార్త):

ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అహర్నిశలు గ్రామ అభివృద్ధికి పెద్ద పెండ్యాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తోట నాగరాజు తోడ్పడతాడని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం ప్రచారంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోనే ఏ గ్రామానికి రానీ నిధులు దరిదాపు 4 కోట్లు నిధులతో పెద్ద పెండ్యాల గ్రామాన్ని అభివృద్ధి చేశామని ఇంకా గ్రామానికి కావలసిన ఏ అవసరమున్న ప్రభుత్వం ఎంపీ కడియం కావ్య స్థానిక ఎమ్మెల్యే నా సాయంతో చేస్తామని నాగరాజు భార్య స్రవంతి తాను సర్పంచిగా పనిచేసే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద పెండ్యాలగ్రామానికి చేపట్టిందని ఇప్పుడు తాను సర్పంచి అభ్యర్థిగా నిలబడ్డాడని తన భార్య లేని



లోటు తీర్చేందుకు వచ్చాడని ప్రజలు ఆశీర్వదించి తనకు అవకాశం ఇచ్చి గెలిపించాలని కత్తెర గుర్తుకు ఓటు వేసి అతనికి మద్దతు తెలపాలని ఈనెల 14వ తారీఖున కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామాభివృద్ధికి నా వంతు పూర్తి సహకారం అందిస్తానని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన నీరుకుళ్ళ సర్పంచ్ అభ్యర్థి తడక నీరజా శ్రీనివాస్

దామోదర్డిసెంబర్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హనుమకొండ జిల్లా పరకాల నియోజక వర్గం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థి తడక నీరజ శ్రీనివాస్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 17 డివిజన్ కార్పొరేటర్ గద్దె బాబు, తెలంగాణ ఉద్యమ నేత, కత్తెరపల్లి దామోదర్, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తరగల ప్రసాద్, యూత్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వంగేటి వేణు, మంద సంజీవ గౌడ్, యువజన నాయకులు కాకాణి శ్రీధర్, రాజ్ కుమార్ వార్డ్ మెంబర్ అభ్యర్థులు తదితరులు పాల్గొని ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఈ



సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తడక నీరజ శ్రీనివాస్ ఇంటి ప్రచారంలో పాల్గొంటూ తనని గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పూర్తిగా తోడ్పడుతానని, గ్రామ ప్రజల అభిప్రాయం, గ్రామ ప్రజల నిర్ణయాలను పరిగణలోకి తీసుకొని గ్రామ అభివృద్ధికి కృషిచేసి దేశంలోనే అత్యుత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానని హామీ ఇచ్చారు.

## తిరుమలాయపల్లిలో కాంగ్రెస్‌కు వెన్నుపోటు

### 8మంది నాయకులపై సస్పెన్షన్ సిఫార్సు

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 12

తిరుమలాయపల్లి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వశపాక ఎల్లయ్య ఓటమికి కారణమైన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పెద్ద కలకలం రేపుతున్నాయి. గ్రామ కాంగ్రెస్ నేతలు కీలక నిర్ణయం తీసుకుంటూ,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు 8మందిని పార్టీకి వెన్నుపోటు పొడిచినవారిగా గుర్తించరుగ్రామ కాంగ్రెస్ కమిటీ అత్యవసర సమావేశంలో జనుగు రత్నాకర్ రెడ్డి,బండి కుమారస్వామి, బండి రమేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గోగుల రమణాకర్ (సోషల్ మీడియా కోఆర్డినేటర్) వశపాక మహేందర్, గజవెల్లి శేఖర్, ఉప్పల శివ,వశపాక రాజుపార్టీ అధికారిక అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేశారని మండిపడ్డారు.గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు



పాశం నరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి,"పార్టీకి నష్టం చేస్తే ఎవ్వరికీ రక్షణ లేదు" అనే సందేశంతో సస్పెన్షన్ సిఫార్సు వినతిపత్రాన్ని నేరుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి పంపించారు.




## ఎన్ఐటి వరంగల్ (ఆర్ ఇ సి) అసోసియేట్ ప్రొఫెసర్ ఆత్మహత్య

ధర్మసాగర్ డిసెంబర్ 12 (ప్రభాతవార్త):

ఎన్ఐటి ఆర్ ఇ సి ప్రొఫెసర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం పి వెంకట సుబ్బారెడ్డి తండ్రి సుబ్బన్న వయసు 43 సంవత్సరములు నివాసం ఎన్ఐటి క్యాంపస్ అను వ్యక్తి గత కొన్ని రోజులుగా మానసిక రుగ్మతతో బాధపడుతూ మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడనీ అతని మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో శుక్రవారం ధర్మసాగర్ రిజర్వాయర్లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడనీ ఇతనికి ఇద్దరి కూతుర్లు ఉన్నారనీ ప్రస్తుతం ఇతను ఎన్ఐటిలో కంప్యూటర్ విభాగంలో అసోసియేటివ్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నాడనీ ఇట్టి విషయమై ధర్మసాగర్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నామని తెలిపారు.

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని కలసిన కార్పొరేటర్లు కాజిపేట్



డిసెంబర్12(ప్రభాతవార్త)

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఇటీవల వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమాతులైన మమ్మద్.అయుబ్ ని వరంగల్ పశ్చిమ నియోజకవశ్గాసనసభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలోమర్యాదపూర్వకంగా కలిసిన 62,63వ డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్,విజయ శ్రీ సయ్యద్ రజాలి.

## పనుల పర్యవేక్షణ సులభతరం చేసే దిశగా ప్రత్యేక పోర్టల్

### –జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

జిల్లాలో ఇంజినీరింగ్ పనుల పర్యవేక్షణను మరింత సులభతరం చేసి పారదర్శకతను పెంచే దిశగా ప్రత్యేక పోర్టల్ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ఇరిగేషన్, ఆర్అండ్‌బి, జాతీయ రహదారులు, పంచాయతి రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ తదితర శాఖలకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఇంజినీరింగ్ శాఖలకు ఏ పథకం కింద ఎంత నిధులు కేటాయించబడ్డాయి, ఏ పనులు చేపట్టారు, వాటి పురోగతి ఎంత, పూర్తి చేయాల్సిన గడువు, ప్రారంభం కాని పనులు, కాంట్రాక్టర్ల సమస్యలు, స్థల సంబంధిత ఇబ్బందులు వంటి అన్ని అంశాలను ఒకే వేదికలో సమగ్రంగా పొందుపరుస్తూ పోర్టల్ రూపొందించామని తెలిపారు. పోర్టల్‌ను పరిశీలించి ఈఈలు మూడు రోజుల్లో ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని, ఇచ్చిన సూచనల ఆధారంగా పోర్టల్‌కు తుదిరూపం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ పోర్టల్ వల్ల పనుల యొక్క పర్యవేక్షణ సులభతరం అవుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఇంజినీరింగ్ శాఖకు ప్రత్యేక ఐడీ కేటాయించి పోర్టల్‌లో లాగిన్ అయ్యే సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఇంజినీరింగ్ అధికారుల సలహాలు, సూచనల ఆధారంగా పోర్టల్‌ను మెరుగుపరిచి తుది వెర్షన్ విడుదల చేస్తామని, అనంతరం అన్ని శాఖల ఇంజినీరింగ్ అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన పనుల వివరాలు, కేటాయించిన నిధులు, పురోగతి వంటి వివరాలను పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్, తిరుపతి రావు, ఆర్అండ్‌బి ఈఈ రమేష్ , పంచాయతి రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ శ్వేతా, జాతీయ రహదారుల డీఈ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక ఆపరేషన్‌లలో డాగ్ స్క్వాడ్ పాత్రను మరింతగా ఉపయోగించుకోవాలి..

### –జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎంటీ (పార్క్)విభాగం, డాగ్ స్క్వాడ్ యూనిట్‌పై జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా వాహనాల రికార్డులు, రోజువారీ మెయింటెనెన్స్ రిజిస్టర్, ఫ్యూయల్ వినియోగ వివరాలు, వాహనాల స్థితిగతులపై ఎస్పీ సమగ్రంగా పరిశీలించారు. బందోబస్తు బాధ్యతల్లో వాహనాలు ఎలాంటి సమస్యలు లేకుండా పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. డాగ్ స్క్వాడ్ విషయంలో కేనైన్‌ల ఆరోగ్య పరిస్థితి, ట్రైనింగ్ రికార్డులు, స్పందన సామర్థ్యం, విభాగం పనితీరు, పరికరాల లభ్యతను పరిశీలించి యూనిట్‌ను మరింత బలోపేతం చేసే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమ రవాణాలు, మాదక ద్రవ్యాల నియంత్రణ, పేలుడు పదార్థాల గుర్తింపు దొంగతనాలు, మర్డర్ కేసుల వంటి ప్రత్యేక ఆపరేషన్లలో డాగ్ స్క్వాడ్ పాత్రను మరింతగా ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. భద్రతా చర్యల్లో వాహన విభాగం, డాగ్ స్క్వాడ్ రెండు కీలక పాత్ర పోషిస్తాయని, ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.




## గంగాదేవి పల్లెలో అధికార పార్టీ అభ్యర్థి "కూసం స్వరూప" చివరగా ప్రచార ర్యాలీ.

గీసుగొండ డిసెంబర్ 12 (ప్రభాతవార్త).

గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో చిట్టచివరగ అధికార పార్టీ అభ్యర్థి "కూసం స్వరూప" ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ ర్యాలీ అనంతరం గ్రామదేవత ఆవరణలో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి యొక్క సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు. నన్ను సర్పంచిగా గెలిపించినచో నేను మన గ్రామానికి లేనటువంటి ఏ సదుపాయం అయినా సమకూర్చి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని ప్రమాణము చేశారు . మనది ఆదర్శ గ్రామము అయినప్పటికీ మన ఊరిలో ఒక దేవాలయం అంటూ లేదు . గ్రామంలో ఒక పెద్ద దేవాలయాన్ని నిర్మించే విధంగా నిధులను ప్రభుత్వంతో కొట్లాడి



సమకూరుస్తానని వాగ్దానం చేశారు . గ్రామంలో ఒక పెద్ద గ్రంథాలయాన్ని నిర్మించి నిరుద్యోగుల పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగాపుస్తక సామాగ్రిని అందిస్తానని, ఇదివరకు మన గ్రామంలో నీటి పన్ను కరెంటు బిల్లు గ్రామపంచాయతీ చెల్లించేది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మీద నెట్టడం జరిగింది .దానిని తొలగిస్తానని మాటిస్తున్నాను.మన గ్రామాన్ని ఇదివరకు ఉన్న విధంగా నేర రహిత గ్రామంగా తీర్చిదిద్దుతానని చిన్నచిన్న సమస్యలు ఏర్పడ్డట్టు అయితే గ్రామ పెద్దల సలహాలతో స్వతహాగా గ్రామములోనే పరిష్కరిస్తానని ఏ కేసు కూడా పోలీస్ స్టేషన్కు పోకుండా మన దగ్గరే పరిష్కారం అయ్యే విధంగా చూస్తానన్నారు.2019 నుండి కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రములోని ప్రతి , పంచాయతీ అభివృద్ధికి నెలకు రెండు లక్షల రూపాయలను ఇవ్వడం జరిగింది .అంటే దాదాపు 5 సంవత్సరాల కాలానికి ఒక కోటి 20 లక్షల రూపాయలు అవుతుంది. గత ప్రభుత్వం ఒక కోటి 20 లక్షల అభివృద్ధి ఏం చేసింది దానిని గ్రామ ప్రజలు గ్రహించాలని అన్నారు. అలా కాకుండా గ్రామపంచాయతీకి వచ్చినటువంటి ఫండ్ ఎంత వచ్చింది దాన్ని ఏ రకంగా ఉపయోగించుకుందాం అని గ్రామ కమిటీల ద్వారా గ్రామ పెద్దల ద్వారా నిర్ణయించి ఆ నిర్ణయాల మేరకు గ్రామములో పనులను సక్రమంగా చేయిస్తానని అన్నారు.గతంలో మన గ్రామము ఏ విధంగా అయితే "కూసం రాజమౌళి "ఆధ్వర్యంలో త్వరితగతిన అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించిందో అదే విధంగా నేను కూడా తూచా తప్పకుండా ఆ నియమాలను పాటించి మన గ్రామ అభివృద్ధికి ,ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడతానని దయచేసి నన్ను మన "గ్రామ ప్రథమ పౌరురాలు"గా నియమిస్తారని ఆశిస్తూ మనసారా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ఇన్చార్జి, గ్రామ కమిటీ అధ్యక్షుడు, గ్రామ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేసి నారు.

## పర్వతగిరిలో ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు వీరే

పర్వతగిరి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల బరిలో పర్వతగిరి మండల కేంద్రంలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.కల్లెడ గ్రామంలో తక్కలపెల్లి శ్రీనివాస్, రావూరు గుగులోతు బద్రమ్మ, ముంజల కుంట తండ తేజావత్ ఝాన్సీ,చౌటపల్లి మట్టపల్లి వెంకటేశ్వర్లు, గోరుగుట్ట తండ బానోతు విజయ లక్ష్మి, జమలాపురం జున్ను కనకయ్య, ఏనుగల్ త్రిరి పద్మ, అన్నారం గాడిపల్లి మహేందర్, చెరువు కొమ్ము తండ దారావాత్ లక్ష్మీ, బూర్గుమల్ల ఏలికట్ట కృష్ణవేణి, రోలకల్ లునావత్ దేవి, దౌలత్ నగర్ ఐలపాక స్వరూప, ఏ బి తండ కిషన్ నాయక్, ముదేతుల తండ మూడు లాకపత్, పెద్ద తండ భుక్య లక్ష్మీ, గోపనపల్లి నాంపల్లి విజయ,చింత నెక్కొండ గాదుదుల రమేష్, బట్టు తండ మంజుల బట్టు, మంత్య తండ నేతవత్ లలిత, హత్య తండ బాదవత్ కిషన్, తూర్పు తండ బానోతు దశరథం,నారాయణపురం మూడు జంపా , తురుకల సోమారం ఏర్పుల శ్రీనివాస్,ఇస్లవాతు తండ మూడు సునీత, కొంకపాక రాయబారపూ రమ దేవీ,శ్రీనగర్ ఎర్రంనేని హైమావతి (ఏకగ్రీవం), మోట్యా తండ నరేష్(ఏకగ్రీవం),దూపతండా ధరంసోతు తిరుపతి(ఏకగ్రీవం), మాల్యా తండ భుక్య మంజుల, గుగులోతు తండ గుగులోతు గ మీ్మ,వడ్లకొండ డెక్కసునీత,అనంతారం తవుటీ శ్రీలత,పర్వతగిరి చీదురు శంకర్ లు సర్పంచులుగా గెలుపొందారు.మొత్తం కాంగ్రెస్ 19 స్థానాలను,టిఆర్ఎస్ 12 స్థానాలను, బిజెపి ఒక స్థానాన్ని,ఇండిపెండెంట్ ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

## ఓటరు ఎన్నికల అవగాహన ర్యాలీ 2025 ప్రగతి మండల సమాఖ్య గీసుగొండ.

### డబ్బు మద్యం కు దూరంగా ఉండండి.

### నీతి నిజాయితీగా ఓటు వేయండి.

### ఎన్నికల అధికారి కలెక్టర్ వరంగల్

గీసుకొండ డిసెంబర్ 12 (ప్రభాతవార్త).

+ గీసుకొండ మహిళా మండల సమాఖ్య ఆధ్వర్యంలో డిసెంబర్ 14 న జరగబోయే ఎన్నికల గురించి భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ పంచాయతీ ఎన్నికలలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించుకుంటూ ప్రజల లోపల ఒక అవేర్నెస్ తీసుకురావడానికి అమితంగా కృషి చేశారు. ప్రతి ఎలక్షన్ సమయంలో పోటీ చేసే అభ్యర్థులు ఓటరుకి ఏదో ఒక రకమైన నజరానాలు ప్రకటిస్తూ వారితో ఓట్లు వేయించుకున్న విషయం విధితమే .అలా కాకుండా ఈసారి వినూతనంగా ఓటరు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మందుకు,



విందుకు లోను కాకుండ, డబ్బుకు దాసోహము కాకుండ, నీతి ,నియమాలు పోగొట్టు కోకుండా నిజాయితీగా ఓటు వేయాలని ఓటర్లకు కొత్త పద్ధతిలో తెలియచేశారు. గీసుకొండ మండలంలోని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం జయప్రదం కావాలని అదేవిధంగా ఓటరులో సహజ సిద్ధంగా ఈ భావాలు ఏర్పడాలని మహిళలు తెలిపారు. ఓటరు ఎప్పుడైతే నీతి నియమాలను పాటిస్తాడో అప్పుడు మన గ్రామానికి ఏ వ్యక్తి అయితే సమర్థుడు అవుతాడో అతనిని ఎన్నుకునే మానసిక స్థితి సరిగ్గా ఉంటుంది .కాబట్టి అప్పుడు మంచి వ్యక్తిని ఎన్నుకునే అవకాశం ఉంటుంది. అందుకని ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. గీసుకొండ మండల ప్రజలు ఈ మహిళా మణులు చేసినటువంటి శ్రమ వృధా కాకుండా ఆలోచించి ఓటు వేసే నిర్ణయాన్ని తీసుకోవాలని మనసారా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ మండల అధికారులు ఎమ్మార్వో రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి,ఎంపీ ఓ శ్రీనివాస్ గీసుకొండ మండల సీసీలు మండల సమాఖ్య మహిళలు ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఓటర్ అవగాహన సదస్సును జయప్రదం చేశారు.

## సేంద్రీయ ఆహారమే ఆరోగ్యకరం

### - ప్రిన్సిపాల్ జ్యోతి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :

సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న అనారోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని సహజ సేంద్రీయ ఆహార ఉత్పత్తులను వినియోగించడమే ఉత్తమమని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి పేర్కొన్నారు. శుక్రవారం కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సహజ సేంద్రీయ ఆహార ఉత్పత్తుల ప్రదర్శనను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారని పేర్కొంటూ దీనికి ప్రధాన కారణం సహజ ఆహారానికి దూరమవడమేనని అన్నారు. రసాయనాలు కలిగిన ఆహార పదార్థాల వల్ల అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. సహజ వ్యవసాయ పద్ధతుల ద్వారా ఉత్పత్తి చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల శరీర ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆమె స్పష్టం చేశారు. బహిరంగ మార్కెట్లో ఈ ఉత్పత్తులు అధిక ధరలకు లభిస్తున్నప్పటికీ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రదర్శనలో తక్కువ ధరలకు నాణ్యమైన సహజ ఆహార ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్లాస్టిక్ సంచుల వినియోగం పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని హెచ్చరిస్తూ సహజ ఆహార ఉత్పత్తిదారులు తయారు చేస్తున్న బయో ప్లాస్టిక్ సంచులను ఉపయోగించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సహజ ఆహార ఉత్పత్తుల స్టాల్స్ నిర్మాణ అధికారి బయ్య సారయ్య, మిల్లెట్స్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, స్టాల్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక భవనం కోసం ఏకం కానున్న సంఘాలు

### జన సమీకరణ చేసి అజంజాహి కార్మిక పక్షాన నిలబడుతాం

### ప్రజా సంఘాల నాయకులు

వరంగల్ సిటీ డిసెంబర్12 (ప్రభాతవార్త)

అజంజాహి మిల్లు కార్మిక భవనం కూల్చివేసి సంవత్సర కాలం అయిన ఇంతవరకు ఏలాంటి నిర్మాణ ప్రయత్నం జరుగక పోవడంతో కాశిబుగ్గ సెంటర్ లో పలు సంఘాలు,పార్టీల నాయకులు నిరసన చేపట్టారు.శుక్రవారం గంగుల దయాకర్ ఆధ్వర్యంలో కాశిబుగ్గ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మిల్లు కార్మికుల భవనం కూల్చివేసి సంవత్సర



కాలం అవుతున్న పట్టింపు లేకపోవడం తో పలు రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు.తిరిగి నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్సీ మౌనంగా ఉండడం సరైంది కాదని అన్నారు.ఈ నెల 16 తారీకున రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు,వామ పక్షాలు,విద్యార్థులు, మేధావులు సమక్షంలో కూల్చివేసిన కార్మిక భవనం ముందు ఉదయం 11 గంటలకు పెద్ద ఎత్తున జనం సమీకరణ చేసి అజంజాహి కార్మిక పక్షాన నిలబడుతామని హెచ్చరించారు.కార్మిక కుటుంబాల కోసం ప్రజలు కార్మిక భవనం కు చేరుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో కాంపెల్లి ప్రవీణ్,సముద్రాల పరమేశ్వర్,గడ్డం శరత్, పాలకుర్తి సత్యనారాయణ, జనగాం కుమారస్వామి, చిలువేరు రవీందర్,నూకల రాణి,డాక్టర్ కొనతం కృష్ణ, ఆకెన వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళ లక్ష్మణ్, యశోద,వెంకటస్వామి, బన్న నర్సింగం,గద్దల శ్యామ్,గుత్తికొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యను బలోపేతం చేయడంలో ప్రభుత్వం ఎంతోకృషి

### - ఎమ్మెల్యే నాయిని

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం కేయూ గెస్ట్ హౌస్లో రిటైర్డ్ ప్రొఫెసర్ల సంఘం కుర్తా, రిటైర్డ్ నాన్‌టీచింగ్ ఉద్యోగుల సంఘం ఆహ్వానంపై జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.సమావేశ అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి వేయి కోట్ల రూపాయలు మంజూరు చేసిన నిర్ణయాన్ని సమావేశంలో ప్రశంసించారు. అదే విధంగా కాకతీయ విశ్వవిద్యాలయానికీ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర తెలంగాణ విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలను బలోపేతం చేయాలని విశ్రాంత ఆచార్యులు, ఎన్జీవో సంఘ ప్రతినిధులు కోరారు. గత రెండు దశాబ్దాలుగా రాష్ట్ర విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని వారు స్పష్టం చేశారు.కార్యక్రమంలో ప్రొఫెసర్లు సదానందం, కూరపాటి వెంకట్ నారాయణ, రవీందర్, ఎర్రగట్టు స్వామి, ఎర్రం రామ్ రెడ్డి, సమ్మయ్య, కందకట్ల సుధాకర్, అలాగే విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు నాగేశ్వరరావు, కృష్ణమాచారి, ప్రభాకర్, మల్లయ్య, మల్లికార్జున పాల్గొన్నారు.



## ముగిసిన ప్రచారాలు.. 14న రెండవ విడత పోలింగ్

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :*

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 14వ తేదీన పోలింగ్ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగింపు సమయం మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిశ్శబ్ద కాలం అమలవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో



రెండవ విడత జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలంలో జరిగే ఎన్నికల సందర్భంగా ఈనెల 14వ తేదీన పోలింగ్ జరగనున్న ప్రాంతాలలో పోలింగ్ ముగింపు సమయానికి 44గంటల ముందు నుండి నిశ్శబ్ద కాలం అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం 5:00 గంటల నుండి ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటల వరకు సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో ఎటువంటి బహిరంగ సమావేశాలు, సభలు, ఊరేగింపులు పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల ద్వారా,సంగీత, నాటక, వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించినవారిపై తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 –సెక్షన్ 214(2) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

## బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

*జనగామ టౌన్, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :*

జనగామ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని స్థానికసంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు.పోస్టల్ బ్యాలెట్



స్వీకరణ విధానం, ధృవీకరణ ప్రక్రియ, బ్యాలెట్ బాక్సుల భద్రత, రికార్డు నిర్వహణ, సిబ్బంది సమన్వయం, సీసీటీవీ పర్యవేక్షణ వంటి కీలక అంశాలను ఆయన సమగ్రంగా సమీక్షించారు. ఈసందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం, నియమావళి అమలు ముఖ్యమని అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా, ఎటువంటి అంతరాయం లేకుండా, పారదర్శకంగా నిర్వహించాలి. అధికారులంతా అప్రమత్తంగా, బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జనగామ ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీఓ లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## చౌడారం కేజీబీవీని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

### - విద్యార్థుల వసతిసౌకర్యాలపై సమీక్ష

*జనగామ కల్చరల్, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :*

జనగామ మండలంలోని చౌడారం గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగాపాఠశాల భవనాల పరిస్థితి, తరగతి గదులు, హాస్టల్ గదులు, శానిటేషన్ సదుపాయాలు, తాగునీటి వ్యవస్థ, వంటశాల, భద్రతా ఏర్పాట్లు, విద్యార్థుల వసతి సౌకర్యాలపై ఆయన సమగ్రమైన సమీక్ష నిర్వహించారు. తక్షణం మరమ్మత్తులు అవసరమైన ప్రాంతాలను గుర్తించి, సంబంధిత విభాగాలకు ఆదేశాలు అందించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యా నాణ్యతకు అత్యంత కీలకం అని, అవసరమైన మరమ్మత్తులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులకు సురక్షితమైన, శుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జీసీడీఓ సోషల్ వెల్ఫేర్ శాఖ డీఈ అండ్ ఏఈ, ఎస్ఓ, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.



## నిర్మాణం పనులు నాణ్యతతో పూర్తిచేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :*

జడ్పీ బాలికల పాఠశాల, భవిత కేంద్రం భవన నిర్మాణ పనులు నాణ్యతతో, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం జనగామ పట్టణంలోని కోర్టు సమీపంలో నిర్మాణంలో ఉన్న జడ్పీ గర్ల్స్ స్కూల్ కొత్త భవనం పనులను, భవితకేంద్రంను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి



పరిశీలించారు. ఈసందర్భంగా జడ్పీ గర్ల్స్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, తరగతి గదుల వ్యవస్థ, భవనం భద్రతా ప్రమాణాలు, మౌలిక వసతుల రూపకల్పన పూర్తి చేయాల్సిన పనులపై ఆయన విపులంగా సమీక్షించారు.భవన నిర్మాణంలో ఏలోపాలు చోటు చేసుకోకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తదుపరి భవితకేంద్రంను పరిశీలించిన అదనపు కలెక్టర్ అక్కడి సిబ్బందితో మాట్లాడి, వికలాంగ పిల్లల నైపుణ్యాభివృద్ధి, అభ్యాస వాతావరణం, అందిస్తున్న సేవలు, అవసరమైన మౌలిక వసతులు, సహాయక పరికరాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాల నిర్మాణాలు విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడిగా భావించాలని, నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, అదేవిధంగా భవిత కేంద్రాలలో పిల్లలకు అందించే సేవలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంఈవో, కోఆర్డినేటర్, ఎంపీడీవో, తహసీల్దార్ లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ సంక్షేమమే ధ్యేయం

### - కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సుంకు అంజయ్య

*తరిగొప్పుల, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :*

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తనను ఆశీర్వదించి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పోతారం సర్పంచ్ అభ్యర్థి సుంకు అంజయ్య కోరారు. శుక్రవారం వందలాది ప్రజలు, వార్డు సభ్యులు, మద్దతు దారులతో కలిసి ఇంటింటి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా, ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతానని, గ్రామ సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. తనను అత్యధిక మెజారిటీతో సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు.



జనగామ వార్త

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

*తరిగొప్పుల, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :*

కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అర్జుల జ్యోతి మధుసూదన్‌రెడ్డి ఉంగరం గుర్తుపై ఓటువేసి గెలిపించి గ్రామ అభివృద్ధికి బాట వెయ్యాలని



డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి ప్రజాసేవలో ముందు ఉండే కాంగ్రెస్ అభ్యర్థి, నిస్వార్థ సేవకులు జ్యోతి మధుసూదన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కి సన్మానంచేసిన బీసీసెల్ మండల అధ్యక్షులు

*చిల్పూర్, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :*

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి సర్పంచి అభ్యర్థిగా గెలుపొందిన నీల



కర్ణాకర్ ముదిరాజ్‌ని శుక్రవారం రోజున కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. సన్మానం చేసిన వారిలో చిల్పూర్ మండల్ బీసీ సెల్ మండల్ అధ్యక్షులు కండ్లకోలు బాలరాజు ముదిరాజ్, లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు కందుకూరి రాజు ముదిరాజ్ మహాసభనియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ గొడుగు కర్ణాకర్ ముదిరాజ్, శ్రీపతిపల్లి ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

## ముమ్మర ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి రమ బాలరాజ్

*తరిగొప్పుల, డిసెంబరు 12 (ప్రభాతవార్త) :*

గ్రామసేవయే తన లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్ అభ్యర్థి బైకని రమ బాలరాజ్ ప్రచారంలో దూసుకు పోతున్నారు. తరిగొప్పుల మండలపరిధిలోని అంకుశాపూర్ గ్రామ బంజేరు పల్లిలో రమ బాలరాజు మద్దతుదారులతో కలిసి కత్తెర గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి, గ్రామ సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.



# గ్రామ అభివృద్ధిని అడ్డుకున్న ఎమ్మెల్యే దొంతి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తెచ్చిన నిధులను ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వెనక్కి పంపి గ్రామ అభివృద్ధిని అడ్డుకున్నాడని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట రూరల్ మండలంలోని కమ్మపల్లి, దాసరపల్లి, గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాసరిపల్లి, చంద్రయ్యపల్లి, కమ్మపల్లి, బానోజీపేట గ్రామాలలో పండించే సపట మిర్చికి జిఐ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన నర్సంపేట పట్టణం నుండి మాదన్నపేట గ్రామం డబుల్ రోడ్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు టియుఎఫ్ ఐడిసిఐ నుండి నిధులు ఇచ్చిన, రెండు సంవత్సరాలుగా పనులను ఆపాడన్నారు. రెండు సంవత్సరాలుగా గ్రామాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వని ఎమ్మెల్యే, సర్పంచ్ ఎన్నికలలో ఓట్లు వేయమని అడుగుతున్నాడు.. వార్డు సభ్యులు, సర్పంచ్ ఎన్నికలకు ముఖ్యమంత్రి తో ప్రచారం నిర్వహించినా ఎమ్మెల్యే, పల్లెప్రగతితో గ్రామాలను, తండాలను, అభివృద్ధి చేసిన ప్రభుత్వం, పల్లె ప్రకృతివనలు, శ్మశాన వాటికలు, సీసీ రోడ్లు, పల్లె దవాఖానలు, గ్రామాసిబ్బందితో పారిశుద్ధం గ్రామాలలో మౌలిక వసతులను సంపూర్ణంగా అందుబాటులోకి తెచ్చాన బిఆర్ఎస్ పార్టీ స ం ౦ ౦ చ అభ్యర్థులను, గ్రామాల అభివృద్ధికి నేను తెచ్చిన ఎస్డిఎఫ్ ప్రత్యేక నిధులను ఎమ్మెల్యే రద్దు చేసిండు, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు ఎందుకు వేయాలో ఎమ్మెల్యేను ప్రజలు నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మండల ఎన్నికల కన్వీనర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుడిసె వాసులకు పట్టాలివ్వాలి

**-తహసిల్దార్ కార్యాలయం ముందు ఏంసిపిఐ (యు) ఆందోళన**

నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డులోని సర్వేనెంబర్ 111లో ప్రభుత్వ భూమిలో గత ఐదు సంవత్సరాలుగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని వారికి ఇప్పటికి పట్టాలు ఇవ్వలేదని తక్షణమే పట్టాలు ఇప్పించి శాశ్వత హక్కులు కల్పించాలని ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సంపేట తాసిల్దార్ కార్యాలయం ముందు ఎంసిపిఐ (యు) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో డిటి రేణుకకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ ఐదేళ్లుగా ఇక్కడ పేదలు ఒంటరి మహిళలు అత్యంత దుర్భర పరిస్థితిలో జీవితం గడుపుతున్నారని పాలకవర్గాలు వీరి సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. సరైన మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వీరికి పట్టాలిచ్చి పేదలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జన్ను విజయ, మెరుగు జయ, కాకి కోమల, గొడిశాల లక్ష్మి, పిట్టల పద్మ, బెజ్జంకి పుష్ప, సుమ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపిక

నర్సంపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ తెలిపారు. వరంగల్ ఓ సిటి మైదానంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నర్సంపేట 9వ తరగతి విద్యార్థి జి అజయ్ ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం గర్వకారణమని, రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఇందుకు కృషి చేసిన పాఠశాల పి.డి తిరుపతిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకరయ్య, ఝాన్సీ, రామకృష్ణ, రాజేష్, సురేందర్, ఖాజా, బాబా, సురేందర్, చంద్రమోహన్, మానస, కౌసల్య తదితరులు విద్యార్థిని అభినందించారు.



# నిజాయితీలో అందరం ఓటేద్దాం

దుగ్గొండి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

నీజాయితీలో అందరం ఓటేద్దాం అని మండల తహసీల్దార్ రాజేశ్వర్ రావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం గ్రామపంచాయితీ సాధారణ ఎన్నికల సందర్భంగా ర్యాలీ మానవహారం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ఒక ఆయుధం లాంటిధన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమేష్కుమార్, శరత్ కుమార్, సీసీలు సుజిత, శారద, కవిత తదితరులు పాల్గొన్నారు.








## మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పరామర్శ



చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని అమీనాభాద్ గ్రామంలో బాధిత కుటుంబాన్ని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న శుక్రవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మురహరి చిన్నరవి తల్లి మురహరి ఆగమ్మ గురువారం మృతి చెందింది. చెందిన విషయం తెలిసిన మాజీ జిల్లా ఫ్లోర్ లీడర్ వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న పిఏసిఎస్ చెర్మన్ మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, గ్రామ మాజీ ఎంపీటీసీ కడారి సునీత సాయిలు గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లాపురం ఐలయ్య, సర్పంచ్ అభ్యర్థి ముడుసు శ్రీకాంత్, ఎర్ర రాజన్న తదితరులు ఉన్నారు.

## నర్సయ్య గౌడ్ మృతి పట్ల విచారం



చెన్నారావుపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఊడుగుల నర్సయ్య గౌడ్ మృతి పట్ల స్థానికులు విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు గ్రామ ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారుల గ్రూపు వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై నర్సయ్య గౌడ్ మృతికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, నర్సయ్య కుమారులు ఐలయ్య, రమేష్, శ్రీను, రాజు, భాగ్య లక్ష్మీ లతో పాటు గ్రామస్తులు పరికి మధుకర్, కుక్కల సతీష్, మాడుగుల కుమారస్వామి, ఇట్టబోయిన అశోక్, కటుకూరి ఎల్లారెడ్డి, గర్నపెల్లి రాజు, ఉట్ల రమేష్, గుల్లపెల్లి రమేష తదితరులు పాల్గొన్నారు.

## ముద్దునూరు పోలింగ్ స్టేషన్‌ను రిటర్నింగ్ అధికారి పరిశీలన

దుగ్గొండి, డిసెంబర్ 12, ప్రభాతవార్త




రెండవ విడుత సాధారణ గ్రామ పంచాయితీ పోలింగ్ స్టేషన్‌ను రిటర్నింగ్ అధికారి ఎలగొండ ం ా వ ం సా న్వ వి ం వ రి శీ లి ం చా ర ం. ఈ సందర్భంగా ముద్దునూర్ గ్రామంలో శుక్రవారం మూడవ పోలింగ్ స్టేషన్ చూశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 14న జరిగే గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణ ఎలా ఉంది, సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ స్టేషన్లో విద్యుత్ సరఫరా నీటి సౌకర్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు

### ఆరో వార్డులో గెలిచి ఉపసర్పంచి కైవాసం

**రేగొండ డిసెంబర్ 12 ప్రభాతవార్త :** గోరుకొత్తపల్లి మండలంలోని వెంకటేశ్వర పల్లి కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న పున్నం రాజు గురు వారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆరవ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందాడు. కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న రాజు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ గ్రామ కమిటీఅధ్యక్షుడు బానోతు రావణ్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ నాయకులు రాజుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యులంతా కలిసి రాజును ఉపసర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీరు నచ్చక



బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. దీంతో గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ తరుపున వార్డు మెంబెర్ గా పోటీ చేసి గెలుపొందిన ఏడుగురు వార్డు మెంబర్ల తో ర్యాలీ గా వాడ వాడ లు తిరుగుతూ తమకు గెలుపు కు సహకరించిన ప్రజల కు ధన్యవాదములు తెలుపుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల రమేష్, బండారు స్రవంతి, గట్టు అనూష, పనస రాంబాబు, దేవేందర్, సురేష్, విజేందర్, శ్రీకాంత్ నవీన్ వెంకన్న రాజకుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ సర్పంచ్ గా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి వారణాసి మోనిక అంజి ఘన విజయం

### ఉప సర్పంచ్ గా ఎల్దండి నరేష్

**రేగొండ డిసెంబర్ 12 ప్రభాతవార్త :** రేగొండ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి వారణాసి మోనిక ఘనవిజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించినప్పటికీ తనకు దక్కకపోవడంతో మొదటి విడత జరిగిన ఎన్నికల్లో వారణాసి మోనిక అంజి నామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలో యూత్ నాయకులంతా కలిసి వారణాసి మోనిక అంజి తో కలిసి ముమ్మారంగ ప్రచారం చేశారు. గ్రామంలో 3016 మొత్తం ఓట్లకు గాను 2380 ఓట్లు నమోదయ్యాయి. వారణాసి మోనిక అంజి కి 1016 ఓట్లు రాగా కాంగ్రెస్ బలపరిచిన గడ్డం విజయ కు 645 ఓట్లు పోల్ అయ్యాయి. 375 భారీ మెజార్టీతో వారణాసి మోనిక అంజి గెలుపొందారు. దీంతో గ్రామంలో యువత అంతా పెద్ద ఎత్తున సంబరాలు





నిర్వహించుకున్నారు. అనంతరం జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యులంతా కలిసి ఏడో వార్డు సభ్యులు ఎల్దండి నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో వార్డు సభ్యులు మైస సురేందర్, కోటి, గండి తిరుపతి గౌడ్, పల్లె కల్పన, తడక ప్రియాంక, పూజారి ప్రవళిక, దోపతి రాజు, గంగుల తిరుపతిమ్మ, బోయ లలిత, అన్నారుపు వెంకట్ రెడ్డి, మేకల రాజు పాల్గొన్నారు.

# 2వ దశ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో** 2వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి 2వ దశ గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహణకు 13వ తేదీన పోలింగ్ మెటీరియల్ పంపిణీ, 14వ తేదీన పోలింగ్, ఓట్లు లెక్కింపు తదితర అంశాలపైరెవెన్యూ, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి రాజ్ తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 10 గంటల వరకు పంపిణీ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ. కేంద్రాల్లో మెటీరియల్ తీసుకున్న సిబ్బంది కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండిమధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. తదుపరి ఖచ్చితంగా మధ్యాహ్నం 2గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. అన్ని.పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓట్లు లెక్కింపు ఆలస్యం జరిగితే తెలియచేయాలని, ఆలస్యానికి కారణాలు తెలియచేస్తూ ఎన్నికల సంఘానికి తెలియచేయాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ పూర్తి అయిన వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకుల అనుమతితో డిక్లర్ చేయాలని తెలిపారు. రెండవ విడత పోలింగ్ జరిగే మండలాల అధికారులు, సిబ్బందితో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎప్పటి కపుడు సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎక్కువ గ్రామ పంచాయతీలు ఉన్న మండలాల్లో గ్రామాల వారిగా 3 భాగాలుగా విభజించి ఇంచార్జిలను నియమించాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ లేని చోట మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ శ్రీలత, డీఈఓ రాజేందర్, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి, ఆర్డిఓ రవి, అన్ని మండలాల ఎంపీడీఓలు, తహసిల్దారులు, ఎంపీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాల పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలి

### -ప్రతాపగిరి కోటను సందర్శించిన పీసీసీఎఫ్ సువర్ణ
### -అటవీ అధికారులతో కలిసి ప్రతాపగిరి కోటలో ట్రెక్కింగ్

**కాటారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం అటవీ శాఖ రేంజ్ పరిధిలోని ప్రతాపగిరి కోటను ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ శుక్రవారం సందర్శించారు. అటవీ ప్రాంతం యొక్క సహజత్వాన్ని, ట్రెక్కింగ్ అనుభవాన్ని ఆస్వాదించేందుకు వారితో పాటు అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రతాపగిరి కోట పరిసరాల్లోని కాంప్-176 ప్రాంతంలో ట్రెక్కింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి అటవీశాఖ అధికారులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు కోట చుట్టూ ఉన్న అటవీ మార్గాల్లో ట్రెక్కింగ్ చేస్తూ, ఆ ప్రాంతం యొక్క పర్యావరణ ప్రాముఖ్యత, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ అభివృద్ధి పనులపై చర్చించారు. పర్యటన క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోవడానికి, స్థానిక అటవీ సంరక్షణ చర్యలను పర్యవేక్షించడానికి ఎంతగానో ఉపయోగపడిందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సీసీఎఫ్ ప్రభాకర్, భూపాలపల్లి, ములుగు డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, రాహుల్ కిషన్ జాదవ్, మహదేవపూర్ డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, కాటారం అటవీ శాఖ రేంజ్ అధికారిణీ జాడి స్వాతి, కాటారం డిప్యూటీ రేంజ్ అధికారి సురేందర్, యామన్‌పల్లి డిప్యూటీ రేంజర్ జే.శ్రీనివాస్, చింతకాని సెక్షన్ అధికారిణీ ఈ.అర్చన, బీట్ అధికారులు సంజీవ్, రాజేందర్, మోనా కౌసర్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# గొరికొత్తపల్లి సర్పంచ్ గా నిమ్మల శంకర్

**రేగొండ డిసెంబర్ 12 ప్రభాతవార్త :**



గోరి కొత్తపల్లి మండల కేంద్రానికి గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీకి చెందిన నిమ్మల శంకర్ ఎన్నికయ్యారు. మొదటి విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిపై 212 ఓట్ల మెజార్టీతో శంకర్ విజయం సాధించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తనను ఆశీర్వదించిన గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించి వెన్నంటి ఉన్న టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి, భూపాలపల్లి బిఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతికి, మండల అధ్యక్షులు హమీద్ కు, టౌన్ అధ్యక్షులు రఘు సాల తిరుపతికి కృతజ్ఞతలు తెలిపారు.

# పాండవుల గుట్టలను సందర్శించిన ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్, జిల్లా ఎస్పీ

**రేగొండ డిసెంబర్ 12 ప్రభాతవార్త :**



మండలంలోని తిరుమలగిరి శివాజీ లో ఉన్న పాండవుల గుట్టలను శుక్ర వారం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ, సిసిఎఫ్ కాళేశ్వరం ప్రభాకర్, డీఎఫ్ఓ నవీన్ రెడ్డి, జిల్లా ఎస్పీ సంకీర్త సందర్శించారు. పర్యావరణ పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి గురించి ఫారెస్ట్ సిబ్బందికి సూచనలు చేశారు. పాండవుల గుట్ట వద్ద రాప్లింగ్, ట్రెక్కింగ్ లో పాల్గొన్నారు. పాండవుల గుట్టల అందాలను తిలకించి అద్భుతంగా ఉన్నాయని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్రను కలిసిన బిఆర్ఎస్ సర్పంచులు

**రేగొండ డిసెంబర్ 12 ప్రభాతవార్త :**



మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మొదటి విడతలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. రూపురెడ్డిపల్లి సర్పంచ్ ముడతనపల్లి కుమార్, దమ్మన్నపేట సర్పంచ్ గంజి అరుణ రజనీకాంత్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే నూతనంగా గెలుపొందిన సర్పంచులను శాలువతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు రూపి రెడ్డి చంద్రారెడ్డి, మేడిపల్లి అశోక్, పంచాగిరి సుధాకర్, మహమ్మద్ రియాజ్, బైరెడ్డి రవీందర్ రెడ్డి, పంచాగిరి బాబురావు, బండి భద్రయ్య, పిట్ట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటను బంగారు కోటగా తీర్చిదిద్దుతా..

**-ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా**

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆశీస్సులతో అభివృద్ధి**

**-బ్యాట్ గుర్తుకు ఓటేసి భూక్య ప్రవీణ్‌నాయక్‌ను గెలిపించండి**

బయ్యారం,డిసెంబర్12,ప్రభాతవార్త:





స్థానిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీ టిడిపి, సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య ప్రవీణ్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన జన సమూహాన్ని చూసి ప్రవీణ్‌నాయక్ విజయం ఖాయమైందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.శుక్రవారం కొత్తపేట గ్రామపంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రవీణ్‌నాయక్ వేగం పెంచారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ ఇప్పటికే కొత్తపేట గ్రామపంచాయతీని ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో కొత్తపేటను బంగారు కోటగా మారుస్తానని అన్నారు. గ్రామంలో కొమురంభీం కాలనీకి, ఎస్సీ కాలనీకి మంచినీటి సమస్య తీర్చడానికి నూతన పైప్‌లైన్ వేయడం జరిగిందన్నారు. ఊరకుంట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. హైవే రోడ్డుపై ఉన్న సంతను ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఆర్ అండ్ బి రోడ్డు మార్చి ట్రాఫిక్‌కు నివారించడం జరిగిందన్నారు. గ్రామంలోని అన్ని మట్టిరోడ్లను సీసీరోడ్లుగా మారుస్తామన్నారు. కొత్తపేట, గంధంపల్లి ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థుల వసతి కోసం సుమారు రెండు కోట్ల రూపాయలతో బాలుర వసతి గృహాన్ని నిర్మిస్తున్నామని, రూ.5లక్షల ఎంపి నిధులతో ముత్యాలమ్మ గుడికి కమ్యూనిటి హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించామన్నారు. కొత్తపేటలో అంగన్వాడి సబ్ సంటర్, నూతన స్కూల్ నిర్మాణాన్ని ప్రారంభించామన్నారు. నామలపాడు పంచాయతీలో రైతుల కోసం 33/11 కేవి 32 లక్షల వ్యయంతో నూతన విద్యుత్ లైన్ ప్రారంభించినట్లు గ్రామంలో అనారోగ్య కారణాలతో వైద్యం చేయించుకున్న వారికి పేద వారికి ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పనుల పురోగతి సాదిస్తున్నామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నాకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ఓటర్లకు పిలుపునిచ్చారు. కొత్తపేట, గంధంపిల్లి ప్రజల ఆశీర్వాదాలతో ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథకంలోకి తీసుకెళ్తానని భూక్య ప్రవీణ్‌నాయక్ హామి ఇచ్చారు.

## అభివృద్ధి చేస్తాం.. ఆశీర్వదించండి

-లేడీస్ పర్సు గుర్తుకు ఓటేసి గెలిపించండి

బయ్యారం,డిసెంబర్12,ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే అభివృద్ధి పనులు చేస్తామని వజ్జ సమత అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడుతూ బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వజ్జ సమత లేడీస్ పర్సు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బయ్యారం ఓటర్లను కోరారు. ప్రచారం చివరి రోజు ముగుస్తుండడంతో గ్రామాల్లో రాజకీయ పరిణామాలు ఉత్కంఠం భరితంగా మారుతున్నాయి. బరిలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యులతో కలసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్, రెండు లక్షల రుణమాఫి, రైతు భరోసా, ఉచిత బస్సు, సన్నబియ్యం, వరికి బోనస్, సిఎం రిలీఫ్‌ఫండ్, ఇందిరమ్మ చీరెలు, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే గ్రామంలోని ప్రధాన సమస్యలైన సీసీరోడ్డు, పారిశుధ్యం, వీదిలైట్లు, మిషన్ భగీరథ నీరు అన్ని కాలనీలకు సరఫరా అయ్యేవిధంగా చూస్తానని హామి ఇస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహించారు. తనకు కేటాయించిన లేడీస్ పర్సు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

## జగ్గుతండ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**-అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసిచూపిస్తా**

-సర్పంచ్ అభ్యర్థి మూడ్ అమల

బయ్యారం,డిసెంబర్12,ప్రభాతవార్త:



ప్రజా సేవ చేయాలనే సంకల్పం, అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష తప్ప తమకు ఎలాంటి స్వార్థపూరిత లక్ష్యాలు లేవని ఆశీర్వదించి అవకాశమిస్తే జగ్గుతండ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని సిపిఎం, సిపిఐ పార్టీలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ జగ్గుతండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి మూడ్ అమల అన్నారు. బ్యాట్ గుర్తుపై పోటీచేస్తున్న తాను ప్రచారంలో ప్రత్యర్థుల కంటే ముందున్నానని తెలిపారు. గ్రామ సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందని, గ్రామంలో హైమాస్ లైట్స్, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని, పారిశుధ్య సమస్యలకు పరిష్కారం చూపి అవసరం ఉన్న చోట సీసీ రోడ్లు వేసి శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి కోసం నిజాయితీగా ప్రజాసేవ చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేస్తున్నానని అన్నారు. వృద్ధుల కోసం, యువత కోసం మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానన్నారు. ఆదరించి ఆశీర్వదిస్తే ప్రజలు గుర్తుంచుకునేలా ప్రజాసేవ చేస్తానని, దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే విధంగా అభివృద్ధి పనులు చేస్తానని మూడు అమల ప్రజలకు హామి ఇచ్చారు. బ్యాట్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి

**-గ్రామాభివృద్ధికి పాటుపడదాం**

**-బయ్యారం సర్పంచ్ అభ్యర్థి దనసరి కోటమ్మ**

బయ్యారం,డిసెంబర్12,ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ బీజేపీ పార్టీ బలపర్చిన స్వతంత్ర్య అభ్యర్థినిగా దనసరి కోటమ్మ బరిలో నిలిచినప్పటి నుండి గ్రామంలో ఎన్నికల వేడి పెరిగింది. గతంలో బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గ్రామానికి చేసిన సేవలను ప్రజలు గుర్తుచేసుకుంటూ కోటమ్మ ప్రచారానికి విశేష స్పందన లభిస్తుంది. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేశారు. సర్పంచ్‌గా పనిచేసిన రోజుల్లో అభివృద్ధి పథకాలు సాకారం చేయడంలో కోటమ కీలకపాత్ర పోషించి గ్రామంలో కీలక సమస్యలను పరిష్కరించారు. సీసీరోడ్లు గ్రామవ్యాప్తంగా, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా సమస్యల పరిష్కారం చూపారు. రైతుల సమస్యలపై వెంటనే స్పందించి వ్యవసాయానికి నిరంతర సహకారం అందించి నాయకురాలిగా పేరుతెచ్చుకున్నారు. మరల నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే ఐమాక్స్ లైట్లు, గ్రామవ్యాప్తంగా డ్రైనేజి, కుక్కల సమస్యకు పరిష్కారం చూపి మరింత అభివృద్ధి చేపడుతామని హామి ఇచ్చారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

-ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల,డిసెంబర్12,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం గార్లలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గార్ల మేజర్ గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలంటే సిపిఐ, ప్రజాసంఘాలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిని బానోత్ పార్వతిని గెలిపించడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. గత పదేళ్లు అభివృద్ధికి దూరంగా ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. చదువుకొని ప్రజల మధ్యలో ఉంటున్న పార్వతిని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వార్డు సభ్యులను అధిక స్థానాల్లో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండలపార్టీ అధ్యక్షుడు రామారావు, జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, నాయకులు బన్సిలాల్, హతిరాంనాయక్, నాగేశ్వరరావు, కృష్ణ, పాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలీసుల కవాతు

సీఐ రవికుమార్

బయ్యారం,ప్రభాత వార్త,డిసెంబర్ 12




నిత్యం ప్రజల శాంతి భద్రతలను కాపాడటమే లక్ష్యంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీస్ అధికారులు 24 గంటలు పనిచేస్తారని సిఐ రవికుమార్ అన్నారు.శుక్రవారం బయ్యారం మండల కేంద్రం, సింగారం గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పోలీస్ కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరపాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి గాంధీ సెంటర్ మీదుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుండా బస్టాండ్ సెంటర్ వరకు కవాతును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్సై తిరుపతి,గార్ల ఎస్సై సాయికుమార్, గార్ల సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది ఏఎస్సైలు,హెడ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

ఎస్సై ప్రవీణ్ కుమార్

ప్రభాత వార్త,చిన్న గూడూరు,డిసెంబర్ 12



గ్రామాలలో నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని చిన్న గూడూరు ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగిం చుకోవాలని గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు పోలీసు శాఖ తరపున అన్ని ఏర్పాటు చేసి భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపాడు.ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియో గించుకోవాలని ఎవరు కూడా శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండాలని ఎన్నికల నిబంధనలను ఎవరు అయినా ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని,అందుకే ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజల విజయం

మంథని ప్రభాతవార్త;

మంథని మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ గా గెలవడం పట్ల మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్

నర్సింహులపేట,డిసెంబర్12 ప్రభాతవార్త

డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటెయ్యండని నర్సింహులపేట కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పెదమాముల యాకయ్యకు కేటాయించిన ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి



గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామంలో రూ.1.70 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణాలు చేశామని రూ.11 లక్షలతో సైడు డ్రైన్లు కూడా నిర్మించామని,దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూడా నిధులు మంజూరుతో టెండర్ కూడా అయిందని త్వరలోనే పనులు కూడా జరుగుతాయన్నారు.75 ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేశామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చిందని మిగిలిన హామీలను కూడా నెరవేరుస్తుందని అన్నారు.గ్రామ సర్పంచ్ ఎంపిక విషయంలో సమిష్టి నిర్ణయాలతోనే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని ఎంపిక జరిగిందని తెలిపారు.ప్రతి కార్యకర్త గెలుపుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ,మండల యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ వేముల జైపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు అలువాల శ్రీనివాస్,మంచినీళ్ళ రవీందర్ రెడ్డి,యదళ్ళ రవీందర్ రెడ్డి,గౌని యాదగిరి,దోమల యాదగిరి,కాస యాకన్న,బత్తుల రమేష్,నెలకుర్తి మోహన్ రెడ్డి,ఎర్ర రవి,దూరు యాకన్న,దూరు బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నైనాల ఉప సర్పంచ్‌కు సన్మానం

నెల్లికుదురు,డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని నైనాల గ్రామంలో 10 వార్డులు ఉండగా,10వార్డులతోపాటు సర్పంచ్‌గా యాసం సంధ్యరమేష్ ఎన్నికై గ్రామంలో బిఆర్ఎస్ ప్రభంజనం సృష్టించిన గ్రామానికి బిఆర్ఎస్



నాయకులు పెరుమాండ్ల ఉపేందర్‌గౌడ్ 10వ వార్డు నుండి గెలుపొందడంతో ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్‌గా ఎన్నికైన క్రమంలో గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ యువజన సంఘం సభ్యులు ఏర్పుల వేణు,ఏర్పుల కిరణ్,నకిరకంటి ఐలయ్య,ఏర్పుల సరేష్,చెడుపాక యాకయ్య,ఏర్పుల సురేష్,దండంపెల్లి సంతోష్,బూర మధు,చెడుపాక వెంకన్న,ఏర్పుల యాకన్న,శివార్ల క్రిష్ణ,శివార్ల శ్యామ్‌లు మర్యాధ పూర్వకంగా పుష్పగుచ్చాన్ని అందచేసి, శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ,మండల నాయకులు చిర్ర శ్రీనువాస్,దండంపల్లి వెంకటసాయిలు పాల్గొన్నారు.

# మానుకోట బస్టాండ్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్12,ప్రభాతవార్త:

మహబూబాబాద్ బస్టాండ్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 2.30గంటల సమయంలో ఆర్టీసీ బస్టాండ్‌లో వృద్ధుడు మరణించినట్లు సమాచారం అందగానే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని మార్చురికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అతన్ని గుర్తించినట్లైతే 8712656933నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.



# రైల్వే డీజిఎంను కలసిన ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

రైల్వే శాఖ ద్వారా మంజూరైన రైల్వే మెగా మెయింటనేన్స్ డిపో నిర్మాణం మానుకోటలోని నిర్మించాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రాజెక్ట్ సాధన కమిటీ సభ్యులతో కలసి



సికింద్రాబాద్ రైల్ నిలయంలో రైల్వే డిజిఎంను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహబూబాబాద్‌లో అనువైన ప్రభుత్వ స్థలం ఉందని, ప్రత్యేకించి గిరిజన ప్రాంతంగా అత్యంత నిరాదారణకు గురై గత 70ఏళ్లుగా ఎటువంటి పరిశ్రమ అభివృద్ధికి నోచుకొని ప్రాంతానికి రైల్వే మెగా ప్రాజెక్టు వస్తే ఈ ప్రాంత అభివృద్ధితో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఈ ప్రాంతంలోనే రైల్వే మెయింటనెన్స్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కోరారు.

**-వేం నరేందర్‌రెడ్డిని కలసిన రైల్వే డిపో సాధన కమిటీ:**

మహబూబాబాద్‌కు మంజురైన రైల్వే మెగా మెయింటనెన్స్ ప్రాజెక్టు తరలిపోకుండా ఈ ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మహబూబాబాద్ రైల్వే సాధన కమిటీ కలిశారు. ముఖ్యమంత్రి భూ సేకరణకు లేఖ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన వారు రాష్ట్ర ప్రభుత్వం మహబూబాబాద్‌లోనే ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి స్థల సేకరణ, ఇతర అంశాలపై స్పష్టంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ కన్వీనర్ డోలి సత్యనారాయణ, కో ఆర్డినేటర్ మైస శ్రీనివాస్‌లు, కో కన్వీనర్‌లు మార్నేని వెంకన్న, గుగ్గిళ్ల పీరయ్య, పిల్లి సుధాకర్, శ్యామ్‌రావు, ఘనపురం అంజయ్య, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో యూనివర్సల్ హెల్త్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఆర్ఎంవో జగదీశ్వర్, డాక్టర్ అయోషా, అసిస్టెంట్ డియంహెచ్‌వో సారంగం, జిల్లా చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటి మీడియేటర్ చెన్న మల్లారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆసుపత్రిలో లభించే వైద్య సౌకర్యాలు, ఆరోగ్య పథకాల ప్రయోజనాలు, అత్యవసర సేవలు వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు. 24గంటల అత్యవసర సేవలు, అవుట్ పేషంట్, ఇన్‌పేషంట్, ప్రసూతి సేవలు, శిశువుల అత్యవసర చికిత్స, డయాగ్నస్టిక్ సేవలు, రక్త పరీక్షలు, ఎక్స్‌రే, స్కానింగ్, ఈసిజి వంటి అనేక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదనంగా ఆరోగ్య శ్రీ, ఎస్ఎస్‌కె. జెఎస్‌వై వంటి పథకాల ద్వారా అందించే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల వైద్యులు, నర్సింగ్ విభాగం, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అబివృద్ధి..

## భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్ఝుల సూర్యప్రకాష్

నర్సింహులపేట,డిసెంబర్13 ప్రభాతవార్త

భాజపా పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని,నర్సింహులపేట భాజపా పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎర్ర వెంకట్రాం నర్సయ్యకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని



కోరుతూ శుక్రవారం నర్సింహులపేట మండల కేంద్రంలో భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్ఝుల సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మొదటగా శ్రీ రాజరాజేశ్వర నవగ్రహ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్ఝుల సూర్యప్రకాష్,భాజపా సీనియర్ నాయకులు,ప్రముఖ పిల్లల వైద్యులు కుంభం అశోక్ రెడ్డి మాట్లాడారు.వెంకట్ రాం నర్సయ్యను గెలిపించుకుంటే కేంద్ర ప్రభుత్వ అధిక నిధులతో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవచ్చని అన్నారు.భాజపా ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్,మండల ప్రధాన కార్యదర్శి కుమారస్వామి,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నితీష్ కుమార్,బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆంజనేయులు,సీనియర్ నాయకులు నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి,సందీప్, సతీష్,ప్రేమ్,నిఖిల్,హరీష్ ఉన్నారు.

# కాంగ్రెస్ ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## -డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి

బచ్చన్నపేట, డిసెంబరు 12 ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతున్నారని డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 26గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల వెంకటచారి, పట్టణ అధ్యక్షుడు మహత్మచారి, సినియర్ నాయకులు నల్లగోనిబాలకిషన్, పాల్గొన్నారు.



## మామను కొట్టిచంపిన అల్లుడు

### -కేసు నమోదు చేసిన సిఐ మహేందర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్12,(ప్రభాతవార్త): మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మామను కొట్టిచంపిన అల్లుడు, అతని తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు తెలిపిన వివరాల ప్రకారం పాత కలెక్టరేట్ కార్యాలయం బాలాజీ హిల్స్‌కు చెందిన మృతుడు బానోత్ లాలునాయక్ అనే వ్యక్తి తన కుమార్తె సాయిలహరిని కురవి మండలం గుండ్రాతిమడుగు పెద్దతండాకు చెందిన గుగులోతు గాంధీబాబు ప్రస్తుతం మిల్ట్రీకాలనీలో నివాసం ఉంటున్న అతనికి ఇచ్చి వివాహం చేశారు. అప్పటి నుండి అధనపు కట్నం కోసం భర్త, అత్తమామలు, ఆడపడుచులు వేదిస్తున్నట్లు తెలిపారు. గురువారం రాత్రి 11.30గంటల సమయంలో సాయిలహరి తనను భర్త, అత్తమామలు కలిసి కొడుతున్నారని తండ్రికి ఫోన్‌చేయగా లాలునాయక్ తన కుమారుడు ప్రదీప్‌ను తీసుకొని మిల్ట్రీకాలనికి చేరుకోగానే వారిపై అందరు కలిసి మూకుమ్మడిగా దాడి చేసి చాతిపై పిడిగుద్దులు గుద్దెసరికి వారు కొట్టిన దెబ్బలకు తన తండ్రి మరణించాడని మృతుని కుమారుడు ప్రదీప్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు.



## ఎమ్మెల్యే సొంత గ్రామంలో ఓట్ల డబ్బుల లొల్లి

### -ఓటుకిచ్చిన డబ్బులు తిరిగి లాక్కున్న వైనం

### -చర్చనీయాంశంగా మారిన సోమ్లతండా వ్యవహారం

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్12,(ప్రభాతవార్త): స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే సొంత గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఓడిన ఓటమి పాలవడంతో ఓట్లకు ఇచ్చిన డబ్బులు తిరిగి లాక్కోవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్నికలకు ముందు రోజు రాత్రి ఎమ్మెల్యే సొదరుడు,



అతని భార్య పార్టీ అభ్యర్థి ఓటుకు 1500చొప్పున ఓటర్లు వద్దు అన్నా వినకుండా అందరికి పంచారు. తీరా ఓటమి పాలైయ్యాక మరుసటి రోజు ఓటమి పాలైన అభ్యర్థి కొంతమంది నాయకులతో కలిసి దౌర్జన్యంగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని భయబ్రాంతులకు గురిచేస్తూ ఓటర్ల నుండి డబ్బులు వసూలు చేశారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు వీరి తీరు పట్ల ఛీ కొడుతున్నారు. ఇలాంటి వ్యక్తులు అధికారంలోకి వస్తే ఇంకా ఎన్ని దౌర్జన్యాలు చేస్తారోనని తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి గొడవను సద్దుమణిగించారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే సొంత గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడం, తిరిగి ఓటర్ల నుండి డబ్బులు లాక్కోవడం చర్చనీయాంశమైంది.

## ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

హుజురాబాద్ టౌన్, (ప్రభాత వార్త): ఈనెల 17వ తేదిన జరగనున్న ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపులో గల రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పిడి శ్రీధర్, జిల్లా ఎన్నికల సహాయధికారిని, ఎంపిడిఓ తూర్పాటి సునీత, ఎంఈఓ బి. శ్రీనివాస్, టిఓటి టి. మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## తండాలను గ్రామపంచాయతీలు చేసిన ఘనత కేసీఆర్‌దే

### -మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్

గార్ల,డిసెంబర్12,(ప్రభాతవార్త): రాష్ట్రంలో తండాలను గ్రామపంచాయతీలను చేసిన ఘనత కేసీఆర్‌దే అని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



పాలడుగు భాస్కర్‌లతో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంగావత్ భారతీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు కేవలం బిఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని సంక్షేమ పథకాలు అందక ప్రజలు గోస పడుతున్నారన్నారు. మేజర్ గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ, సిపిఎం కూటమిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కందునూరి శ్రీనివాస్, సత్యవతి, సుధాకర్, రమేష్, ఈశ్వర్ లింగం, రాధాకృష్ణ, సత్యంగౌడ్, వెంకటేశ్వర్లు, నాగమణి, అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పనిచేసే సర్కారుకు పట్టం కట్టండి...

### మొదటి విడుత ఫలితాలను స్పూర్తిగా తీసుకోండి..

### నాగారంలో ఓడితల ప్రణవ్ పిలుపు..

జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాతవార్త);; రాష్ట్రంలో గురువారం జరిగిన మొదటి విడుత పంచాయితీ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు పట్టం కట్టారని పనిచేసిన ప్రభుత్వానికి అండగా నలిచిరాని, నిన్న వచ్చిన ఫలితాలను హుజురాబాద్ నియోజకవర్గంలోని ఓటర్ దేవుళ్లు స్పూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి అంటూ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందంతో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో అశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రణవ్‌బాబు మాట్లాడుతూ ఎప్పుడు ఇచ్చిన మాట తప్పనని, రెండేళ్ల క్రితం ఇదే గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓట్లకోసం మీ వద్దకు వచ్చినప్పుడు గెలిచిన, ఓడిన మీ ఇంటి ముందు మీ బిడ్డగా మీకు నీడలా ఉంటానని ఇచ్చిన మాటకు కట్టుబడి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని పనిచేసిన ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి విడుతల వారిగా తన వంతుగా కృషి చేస్తున్నానని ప్రణవ్ అన్నారు. నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి మమత ప్రదీప్ తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామస్తులు డప్పుచప్పుళ్లతో మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. మమతను అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు ఆశీర్వదిస్తున్నారని రాబోయే రోజుల్లో అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను మీ గడపకు చేరే విధంగా తాను కృషి చేస్తానని గ్రామస్తులకు ప్రణవ్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్నురాం రావు, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## కేయూ స్వర్ణోత్సవ సంవత్సర విద్యార్థిగా గర్వపడాలి

### - కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 12 (ప్రభాతవార్త): "కాకతీయ విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ సంవత్సర విద్యార్థి గా గర్వపడాలి" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ అధ్యక్షతన, విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో క్యాంపస్ కళాశాల విభాగాల మొదటి సంవత్సర విద్యార్థులకోసం నిర్వహించిన "ఇండక్షన్ ప్రోగ్రాంలో



ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యూనివర్సిటీలో వనరుల లభ్యత మేరకు సదుపాయాలు కల్పిస్తాంఅని, వాటిని అభిలాషనియ స్థాయికి వినియోగించుకోవాలన్నారు. గ్రామీణప్రాంత, మొదటితరం విద్యార్థులుగా మీలో ఉన్న పట్టుదల, ఆసక్తిని కొనసాగిస్తూ ఉన్నత లక్ష్యసాధన, రోల్ మోడల్ గా లో ప్రణాళికబద్ధంగా, కష్టపడే తత్వంపై దృష్టి పెట్టాలన్నారు. పరిపక్వత చెందిన పి.జి విద్యార్థులుగా స్కిల్స్, లీడర్షిప్, వ్యక్తిత్వంపై శ్రద్ధ పెట్టాలని, వాటిని పెంపొందించుకోని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. క్యాంపస్‌లో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవకాశాలను అందిపుచ్చుకోని సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోవాలన్నారు. నాణ్యమైన విద్యనూ అందించటమే విశ్వవిద్యాలయ లక్ష్యం అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం డ్రగ్ రహిత, ఆల్కహాల్ రహిత క్యాంపస్ గా మర్చుకుందాం అన్నారు. అనతికాలం లోనే ముఖ గుర్తింపు హాజరును తీసుకోని వస్తున్నట్లు తరగతి గదిని వదలవద్దు అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం న్యాక్+ గ్రేడ్ యూనివర్సిటీ అని రుసా నిధులతో కే హబ్‌ను వినియోగంలోనికి తీసుకోని వస్తున్నట్లు, తద్వారాఅంకురాలకు ఊతం పలుకుతుందని, ఆంగ్ల బాషాపై పట్టుతో ఉపాధి, అభివృద్ధి కి అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య సురేష్‌లాల్, ఏసీపీ జితేందర్‌రెడ్డి, నార్కోటిక్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.రమేష్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో హన్మకొండ పూర్వపు బార్‌కౌన్సిల్ అధ్యక్షులు మాతంగి రమేష్‌బాబు, ఆచార్య మామిడాల ఇస్తారి, ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి,ఈసం నారాయణ, డా.ఎల్‌పి.రాజ్‌కుమార్, చిర్రా రాజు, డా.బి.రమ, డా.బి.దీపాజ్యోతి,డా.మేఘనరావు తదితరులు పాల్గొన్నారు.

## కేజిబివి కళాశాలలో ఐఓఈ జేఈఈ క్యాంపు ప్రారంభం

కమలాపూర్, (ప్రభాత వార్త): కమలాపూర్ కేజిబివి కళాశాల యందు శుక్రవారం ఐఓఈ భాగంగా జేఈఈ క్యాంపుని డీఈవో గిరిరాజ్ గౌడ్ ప్రారంభించారు. ఈ క్యాంపులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేజిబివి లో ఉన్న పిల్లలు స్క్రీనింగ్ ఎగ్జామ్ ద్వారా 25 మంది పిల్లలు సెలెక్ట్ కావడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా కేజిబివి కమలాపూర్ నందు ఐఓఈ జేఈఈ క్యాంపు కొనసాగుతుంది. ఈ క్యాంపు నందు సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్‌తో క్లాసెస్ కండక్ట్ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా డిఇఓ గిరిరాజ్ గౌడ్ మాట్లాడుతూ ఈ క్యాంపు ద్వారా పిల్లలు భవిష్యత్తులో ఎంతో ప్రయోజనం పొందుతారని అన్నారు. పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకున్నారు. డిఈసిఓ సునీత మాట్లాడుతూ ఈ క్యాంపులో పిల్లలకు అత్యుత్తమమైన సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్ తో క్లాసెస్ కండక్ట్ చేయడం జరుగుతుందని అన్నారు. పిల్లలు ఈ క్యాంపులో పాల్గొని ప్రయోజనం పొందాలని కోరుకున్నారు.

# మాచర్ల జ్యోతి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ధర్మసాగర్ డిసెంబర్ 12 (ప్రభాతవార్త):**



మాచర్ల జ్యోతి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించి ధర్మసాగర్ గ్రామ అభివృద్ధికి తోడ్పడండి అని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ధర్మసాగర్ గ్రామాభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం కడియం కావ్య కడియం శ్రీహరి అయిన నా పాత్ర ఎంతో ఉందని ఇంకా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాచర్ల జ్యోతి కి ఓటు వేసి గెలిపించి గ్రామాభివృద్ధిలో ప్రజలంతా ఐక్యం కావాలని అన్నారు. నిస్వార్థ నాయకులు మాచర్ల జ్యోతి ఏలియా అని ఎంతో ఆలోచించి వీళ్లను ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకున్నామని ఎవరికో అనామకులకు ఓటు వేస్తే గ్రామ అభివృద్ధి జరగదని ప్రభుత్వం మనది కాబట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మీ ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ధర్మసాగర్ కు గ్రామంలోని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని రానున్న కాలంలో ఫోర్ లైన్ రోడ్ ధర్మసాగర్ కు చేస్తామని అన్నారు. మాచర్ల జ్యోతి ఏలియాలు నిస్వార్థం లేని నాయకులని ఎవరి దగ్గర ఒక పైసా కూడా ఆశించరని అవసరమైతే తమకున్నది పెట్టే గుణం వాళ్ళదని గ్రామ అభివృద్ధికి వాళ్ళ తోడ్పాటు ఎంతో ఉందని అదే ఉద్దేశంతో మేము సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నిక చేసామని అన్నారు. ఎవరెవరో చెప్పే మాటలు నమ్మవద్దని మాట ఇస్తే నెరవేర్చే గుణం కాంగ్రెస్ పార్టీ కడియం శ్రీహరి అని ధర్మసాగర్ అభివృద్ధి టూరిజం మన వల్లే సాధ్యం అవుతుందని అన్నారు. మాచర్ల జ్యోతి ఏలియా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు మనవి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సకాలంలో పరిహారం అందించాలి

**సుబేదారిపభాతవార్త):**



.కలెక్టర్ స్నేహ శబరీష్..హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆత్యాచార కేసుల్లో బాధితులకు పరిహారం చెల్లింపు పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో అత్యాచార కేసుల్లో బాధితులకు పరిహారాన్ని సకాలంలో అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్ని అత్యాచార కేసులు నమోదయ్యాయి, ఛార్జిషీట్ చేయడానికి ఎన్నిరోజులు పడుతుంది, ఇప్పటి వరకు ఎన్ని కేసులు పెండింగ్ లో ఉన్నాయి, బాధితులకు పరిహారం చెల్లింపు, తదితర అంశాలను గురించి జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అత్యాచార బాధితులకు పరిహారం చెల్లింపులో ఆలస్యం జరగకుండా చూడాలన్నారు. ప్రతి రెండు నెలలకోసారి కమిటీ సమావేశం కావాలని, ఆ సమావేశంలో చర్చించే అంశాలను ముందస్తుగా తెలియజేయాలన్నారు. అత్యాచార ఘటనలు జరగకుండా అవగాహన కార్యక్రమాలను అధికారులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ నిర్మల, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రేమకళా, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, సీఎంవో సుదర్శన్ రెడ్డి, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సంజీవ రావు, ఇంచార్జి డీసీపివో ఎస్ ప్రవీణ్ కుమార్, ఈవో సింధురాణి, డివిఆక్ట్ కౌన్సిలర్ పావని, భరోసా ఎస్సై కే శ్రీలత, పీఎంహెచ్ఎన్ డాక్టర్ రూబీనా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇందిర, శైలజ, మరియు మానస, స్వర్ణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# వేలేరు గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జంగా,రాఘవరెడ్డి

**కాజీపేట్ డిసెంబర్12(ప్రభాతవార్త)**




తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా వేలేరు మండలంలోని వేలేరు గ్రామంలో ఇండిపెండెంట్ అభ్యర్థిని, బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి, సద్దాం హుస్సేన్ వేలేరు మండలంలో ప్రచారం జోరుగా సాగుతుంది. ఇండిపెండెంట్ అభ్యర్థి, సద్దాం హుస్సేన్ పై అక్కడి ప్రజలు ఆసక్తిచూపుతున్నారు. అందుకుగాను ఇంటింటి ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. ఈ బహిరంగ సభ కార్యక్రమంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్, జంగా. రాఘవరెడ్డి పాల్గొని, గడప గడపను తట్టి ప్రభుత్వం చేసిన హామీలను, పథకాలను అనగా లబ్ధిదారులకు సన్నబియ్యం ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు, నష్ట పోతున్న రైతులను ఆదుకోవడం మనకు అండగా ఉంటుంది అని వివరించారు. మన అభ్యర్థి, సద్దాం హుస్సేన్ నమ్మకమైన వ్యక్తి మన ఇంటివాడు అలాంటి వారిని గెలిపించుకుంటే మన ఊరుబాగుపడుతుంది. అందరు రిమోట్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిండిచాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల. విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు, మద్దెల. శోభారాణి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మహమూద్, దేవర, రమేష్, రాజ్ కిరణ్, చింటూ, భరత్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఓటర్లు, పాల్గొన్నారు.

# మేడారం జాతర పాయింట్స్ తనిఖీ చేసిన ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ (జెడి) సి. నర్మదా, ఐపీఎస్

**డిసెంబర్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:ఆర్టీసీ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ సి. నర్మదా, ఐపీఎస్ శుక్రవారం హనుమకొండ వచ్చిన సందర్భంగా కాజీపేట లోని మేడారం ఆర్టీసీ క్యూ లైన్ పాయింట్స్ను తనిఖీ చేశారు. అక్కడ పాయింట్స్ లో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలకుండా క్యూ లైన్స్ సరిగా ఉండేటట్లు సూచనలు ఇచ్చారు. అలాగే జాతర సందర్భంలో సెక్యూరిటీ ఎంతమంది ఉండాలి, ఎలా ఉండాలి అని దశ, దిశ నిర్దేశించారు. అక్కడనుండి హైగ్రీవచారి కాంపౌండ్ గ్రౌండ్ కి వచ్చి అక్కడ ఏర్పాటుచేసిన జాతర పాయింట్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సెక్యూరిటీ సిబ్బందికి దశా, దిశా నిర్దేశించారు. అనంతరం మేడారం వెళ్లి మేడారంలో జాతర సందర్భంగా ప్రయాణికుల కు ఏర్పాటుచేసిన క్యూలైన్లను పరిశీలించి అక్కడ కూడా సెక్యూరిటీ కి తగిన సూచనలు ఇచ్చి అనంతరం హైదరాబాద్ వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ వి అండ్ ఎస్ ఓ మహంకాళి రామ్మూర్తి, హైదరాబాద్ వి అండ్ ఎస్ ఓ సంతోష్ కుమార్, విజిలెన్స్ ఇన్స్పెక్టర్ వెంకటమ్మ, కరీంనగర్ జోన్ వి అండ్ ఎస్ ఓ ఎం. రవీందర్, హనుమకొండ రీజినల్ మేనేజర్ కార్యాలయ సెక్యూరిటీ హెడ్ గార్డ్ బాసాని రవి తదితరులు పాల్గొన్నారు

# తిరుమలాయపల్లిలో కాంగ్రెస్‌కు వెన్నుపోటు

**8మంది నాయకులపై సస్పెన్షన్ సిఫార్సు**

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 12**



తిరుమలాయపల్లి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వశపాక ఎల్లయ్య ఓటమికి కారణమైన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు పెద్ద కలకలం రేపుతున్నాయి. గ్రామ కాంగ్రెస్ నేతలు కీలక నిర్ణయం తీసుకుంటూ, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు 8మందిని పార్టీకి వెన్నుపోటు పొడిచినవారిగా గుర్తించరుగ్రామ కాంగ్రెస్ కమిటీ అత్యవసర సమావేశంలో జనుగు రత్నాకర్ రెడ్డి, బండి కుమారస్వామి, బండి రమేష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గోగుల రమణాకర్ (సోషల్ మీడియా కోఆర్డినేటర్) వశపాక మహేందర్, గజవెల్లి శేఖర్, ఉప్పల శివ, వశపాక రాజుపార్టీ అధికారిక అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేశారని మండిపడ్డారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, "పార్టీకి నష్టం చేస్తే ఎవ్వరికీ రక్షణ లేదు" అనే సందేశంతో సస్పెన్షన్ సిఫార్సు వినతిపత్రాన్ని నేరుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి పంపించారు.


# హన్మకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాలభైరవ దేవస్థానంలో భక్తుల కొలహాలం

**అనగాష్టమి కాలభైరవ అష్టమి సందర్భంగా కాలభైరవ జయంతి ఉత్సవాలకు పోటెత్తిన భక్తులు**

**సిద్దుల గుట్టపైన కొలువైన కలభైరవ దర్శనం కోసం బారులు తీరిన భక్తులు**

**డిసెంబర్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

కాలభైరవాష్టమి సందర్భంగా భైరవుడ్ని దర్శించుకుంటే ఎలాంటి దోషాలు ఉన్నా తొలగిపోతాయని నమ్మకంతో భక్తులు తండోపతండాలుగా కాలభైరవ దేవస్థానానికి తరలివచ్చారు. తెల్లవారుజామునండి దర్శనాల కోసం క్యూ లైన్ లలో వేచి ఉన్న భక్తులు. దర్శనం కోసం రెండు గంటల సమయం. మెట్ల మార్గం ద్వారా కొండపైకి ఎక్కి కాలభైరవుని దర్శనం చేసుకుంటున్న భక్తులు. భైరవాష్టమి సందర్భంగా కొండపైన భోజనాలు ఏర్పాటు. పెద్ద ఎత్తున తరలివచ్చిన అయ్యప్ప స్వాములు.



కుటుంబ సమేతంగా వచ్చి కాలభైరవుని దర్శించుకుంటున్న ఓరుగల్లు ప్రజలు. హనుమకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సిద్దులు గుట్టలో స్వయంభుగా వెలసిన కాలభైరవుని దేవస్థానంలో శుక్రవారం కాలభైరవ జయంతి సందర్భంగా భైరవష్టమి ఘనంగా నిర్వహించారు. కాలభైరవ దేవాలయ ప్రధాన పూజారి వినయ్ ఆధ్వర్యంలో తెల్లవారుజామున 3 గంటల నుండి కాలభైరవునికి అభిషేకాలు నిర్వహించి, అనంతరం అర్చనలు, అలంకరణ చేసిన తరువాత భక్తుల దర్శనార్థలు ఏర్పాటు చేశారు. కొండపై కొలువైన కాలభైరవుని దర్శించుకోవడానికి ఓరుగల్లు నగర ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. దేవాలయాన్ని పూర్తిగా బంతిపూలతో అద్భుతంగా అలంకరించడమే కాకుండా ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడంతో వేలాది మంది శుక్రవారం కాలభైరవుడ్ని దర్శించుకున్నారు. అనగాఅష్టమి, భైరవాష్టమి రోజున కాలభైరవ జయంతి రోజున జరిగే ప్రత్యేక యజ్ఞాలు కూడా నిర్వహించడంతో భక్తులు యజ్ఞంలో కూడా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అక్కడ మహాన్నదానంలో పాల్గొని ప్రసాదాలు కూడా స్వీకరించారు. భక్తులు వేలాదిగా తరలిరావడంతో సిద్ధుని గుట్ట మొత్తం భక్తులతో కిటకిటలాడింది. క్యూలైన్లలో రెండు గంటలకు పైగా వేచి ఉండి కాలభైరవుని దర్శించుకున్నారు. అదేవిధంగా గ్రహదోషాలు, కుజ దోషాలు, ఎలాంటి ఉన్నా కూడా తొలగిపోవాలని భైరవ దీపాన్ని వెలిగించారు. ప్రతి నెల అష్టమి, అమావాస్య పర్వదినాన నిర్వహించే అభిషేక అర్చనలలో ప్రత్యేకంగా భక్తులు పాల్గొని దోషాలు తొలగించుకొని పిల్లలు కుటుంబ సమేతంగా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని ఆ దేవున్ని ప్రార్థించారు. కాలభైరవి జయంతి ఉత్సవాలలో పెద్ద ఎత్తున మహిళలు కుటుంబ సమేతంగా వచ్చి దర్శనాలు చేసుకొని పూజల్లో పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ రావుల కోమల కిషన్, 53వ డివిజన్ సోదా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

